రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 55 | శనివారం 22 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 55 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 22 SATURDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00

## ఆ వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా: సీఎం చంద్రబాబు



అమరావతి: సీఎం చంద్రబాబు నాయుడు తన మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం వేంకటేశ్వరస్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు వెంగమాంబ అన్నవితరణ కేంద్రంలో అన్నప్రసాదం స్వయంగా వడ్డించారు. అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. “రాష్ట్రంలో ఇప్పటికీ చాలా గ్రామాల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయాలు లేవు. ఆయా గ్రామాల్లో వెంకన్న ఆలయాల నిర్మాణాల కోసం నిధులు సేకరించేందుకు ట్రస్టు ఏర్పాటు చేస్తాం. నాడు ఎన్టీఆర్ అన్నదానం, నేను ప్రాణదానం కార్యక్రమాలు ప్రవేశపెట్టాం. మూడవ కార్యక్రమంగా ఆలయాల నిర్మాణాలను తలపెడుతున్నాం. మాధవ సేవ కోసమే ఆలయాల నిర్మాణానికి ట్రస్ట్ ఏర్పాటు చేస్తాం. ట్రస్ట్‌కు వచ్చే నిధులు పగడ్బందీగా ఖర్చు చేస్తాం. వేంకటేశ్వరస్వామి ఆస్తులు ఎవరు కబ్జా చేసినా వాటిని తిరిగి దేవుడికే చెందేలా చేస్తాం” అని చంద్రబాబు అన్నారు.

**వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా...**

దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా వేంకటేశ్వ రస్వామిని దర్శించుకున్నామని చంద్రబాబు తెలిపారు. ప్రతి పుట్టిన రోజు నాడు తిరుమలలో అన్నదానం చేయడం ఆనవాయతీగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. తిరుమలలో అన్నదానాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారన్నారు. ఇప్పటికి విరాళాల ద్వారా రూ.2,200 కోట్లు కార్పస్ ఫండ్ ఏర్పాటైందని, అన్నదానం ఒక మహత్తర కార్యక్రమమని సీఎం అభివర్ణించారు. ఇది శాశ్వతంగా జరుగుతు ందన్నారు. తాను ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించానని, మానవ సేవ మాధవ సేవ రెండూ ఉంటాయని ప్రాణదానం తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించి కిందకు వస్తున్న సమయంలోనే తనపై 24 క్లేమోర్‌మైన్స్ పేల్చారని తెలిపారు. అన్ని క్లేమోర్స్ పేల్చినా తాను ప్రాణాలతో ఉన్నానంటే దానికి కారణం సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి ప్రాణభిక్ష పెట్టడమేనని అన్నారు. ఎవరైనా సరే... 24 క్లేమోర్ మైన్స్ పేలితే ప్రాణాలతో తప్పించుకోలేరని, తాను కేవలం వేంకటేశ్వరస్వామి మహిమ వల్లే బతికానని చెప్పుకొచ్చారు.

## కర్ణాటక అసెంబ్లీలో 'హనీ ట్రాప్' రగడ... విచారణకు సిద్ధమైన ప్రభుత్వం



న్యూఢిల్లీ : కర్ణాటక అసెంబ్లో హనీ ట్రాప్ దుమారం రేగింది. మంత్రులు సహా అనేకమంది హనీ ట్రాప్‌లో చిక్కుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి. బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో హనీ ట్రాప్ అంశాన్ని లేవనెత్తారు. పలు సీడీలను ప్రదర్శిస్తూ, అసెంబ్లీ స వ నా వే శా ల న ం అడ్డుకునేందుకు ప్రయత్నించారు. హనీ ట్రాప్ అంశంలో నిగ్గు తేల్చాలంటూ సభలో నినాదాలు చేశారు. సీబీఐ దర్యాప్తు కోసం డిమాండ్ చేశారు.ఓ దశలో కాగితాలు చించి విసిరేసిన బీజేపీ ఎమ్మెల్యేలు అదే ఊపులో స్పీకర్ పోడియంను చుట్టుముట్టారు. బీజేపీ ఎమ్మెల్యేల తీరుపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. హనీ ట్రాప్ నిజమే అని తేలితే, అందులో ప్రమేయం ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరినీ రక్షించే ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదని సిద్ధరామయ్య ఉద్ఘాటించారు. అటు, హనీ ట్రాప్ కలకలం చెలరేగడంతో రాష్ట్ర హోంమంత్రి జి.పరమేశ్వర ఉన్నతస్థాయి కమిటీ విచారణకు హామీ ఇచ్చారు. సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న గురువారం ఈ వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకువచ్చారు. దాదాపు 48 మంది రాజకీయ నాయకులు హనీ ట్రాప్ కు గురయ్యారని ఆయన ఆరోపించారు. దీనిపై బీజేపీ నేతలు సీడీలను ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేయడంతో ఈ వ్యవహారం మరింత తీవ్రరూపం దాల్చింది. హనీట్రాప్ ఎవరు చేసినా అది తప్పేనని సిద్ధరామయ్య అన్నారు. అయితే, బీజేపీ మాత్రం తమ ఆందోళనను విరమించలేదు. ఓ బీజేపీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, “హనీట్రాప్ కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో ఎంత డబ్బు కేటాయించింది?” అని ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి స్పందిస్తూ, “మీకు ఇంకేం కావాలి? విచారణ జరుగుతుందని చెప్పాం కదా” అని అసహనం వ్యక్తం చేశారు. దీంతో బీజేపీ ఎమ్మెల్యేలు సభను అడ్డుకున్నారు, నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. “ఫ్యాక్టరీ ఫ్యాక్టరీ - సీడీ ఫ్యాక్టరీ! సదాశివనగర్ సీడీ ఫ్యాక్టరీ!” అంటూ నినాదాలు చేశారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సదాశివనగర్‌లో నివాసం ఉంటున్నందున, ఆయనను లక్ష్యంగా చేసుకుని ఈ నినాదాలు చేశారు.

## సాయిరెడ్డి స్థానంలో రాజ్యసభకు కూటమి అభ్యర్థి ఫిక్స్..!



అమరావతి: ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి పై బీజేపీ పట్టు బిగిస్తోంది. భాగస్వామ్య పార్టీగా ఉంటూనే బలం పెంచుకోవటం పై వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక రాజ్యసభ.. ఒక ఎమ్మెల్సీ సీటు దక్కించుకున్న బీజేపీ.. ఇప్పుడు మరో రాజ్యసభ స్థానం పైన కన్నేసింది. వైసీపీలో కీలకంగా వ్యవహరించిన సాయిరెడ్డి రాజీనామా తో ఏపీ నుంచి రాజ్యసభ స్థానం ఖాళీ అయింది. ఈ సీటు కోసం టీడీపీ - బీజేపీ నుంచి ఆశావాహులు రేసులో ఉన్నారు. కాగా, ఈ సీటు ఎవరికి దక్కుతుందనేది దాదాపు స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది.

**మారుతున్న సమీకరణాలు**

కూటమిలో ఆసక్తి కర లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. తాజాగా ఎమ్మెల్సీ సీట్ల ఖరారులోనూ బీజేపీ వ్యూహాత్మకంగా చివరి నిమిషంలో ఒక సీటు దక్కించుకుంది. రాజ్యసభ స్థానాల విషయం లో బీజేపీ కొత్త లెక్కలు తెర మీదకు తెస్తోంది. ఏపీలో కొద్ది నెలల క్రితం మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయితే.. తొలుత మూడు పార్టీలకు ఒక్కొక్కటి చొప్పున తీసుకోవాలని భావించినా.. చివరకు టీడీపీ నుంచి వచ్చిన అభ్యర్ధనతో పవన్ తన సోదరుడు సీటును త్యాగం చేసారు. ఫలితంగా టీడీపీ రెండు.. బీజేపీ కి ఒక సీటు దక్కాయి. ఇప్పుడు విజయ సాయిరెడ్డి రాజీనామాతో మరో రాజ్యసభ సీటు కూటమికి దక్కనుంది. అయితే, ఈ సీటు మూడు పార్టీల్లో ఎవరికి వారు తమకే అనే అంచనా తో ఉన్నారు. కానీ, సాయిరెడ్డి ఖాళీ చేసిన స్థానం బీజేపీకి దక్కనుంది.

**బీజేపీ కొత్త లెక్కలు** ఇప్పటికే ఢిల్లీ బీజేపీ నాయకత్వం చంద్రబాబు, పవన్ కు స్పష్టం చేసి నట్లు సమాచారం. సామాజి క సమీకరణాల ఆధారంగా రాజ్యసభకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి వస్తోంది. వైసీపీ నుంచి ముగ్గురు బీసీ రాజ్యసభ ఎంపీలు కూటమిలో చేరారు. తిరిగి మూడు సీట్లలో రెండు బీసీ వర్గాలకే కేటాయించారు. కొత్త అభ్యర్థి జూన్ 2028 వరకు ఎంపీగా కొనసాగే అవకాశం ఉంటుంది. సాయిరెడ్డి స్థానం రాయలసీమకు చెందిన రెడ్డి వర్గానికి కేటాయించాలని తొలుత భావించారు. ఈ క్రమంలో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి పేరు తెర మీదకు వచ్చింది. ఇప్పుడు అనూహ్యంగా బీజేపీ అధి నాయకత్వం మరో పేరు వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. బీజేపీ వాయిస్ జాతీయ స్థాయి లో బలంగా వినిపించే జీవీఎల్ నరసింహారావు పేరు ఫైనల్ అవుతుందని ప్రచారం సాగుతోంది.

**బీజేపీ అభ్యర్థిగా..!** : జీవీఎల్ నరసింహారావు గతంలో యూపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. 2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా విశాఖ నుంచి పోటీ చేసేందుకు చివరి వరకు ప్రయత్నించారు. కాగా, టీడీపీ విశాఖ సీటు ఇవ్వటానికి నిరాకరించింది. ఫలితంగా అనకాపల్లి సీటు దక్కగా.. అక్కడ నుంచి సీఎం రమేశ్ పోటీ చేసి గెలుపొందారు. ఇప్పుడు జీవీఎల్ కు రాజ్యసభ సీటు ఇవ్వాలని పార్టీ అధి నాయకత్వం భావిస్తున్నట్లు ఢిల్లీ బీజేపీ ముఖ్య నేతల సమాచారం. కిరణ్ కుమార్ రెడ్డి ఈ పదవి కోసం ఇప్పటికే సీఎం చంద్రబాబుతో పాటుగా బీజేపీ ముఖ్య నేతలతోనూ సంప్రదింపులు చేసారు. కాగా, ఈ సీటు బీజేపీకే వెళ్లుందని టీడీపీ నేతలు సైతం చెబుతున్నారు. ఇక.. జీవీఎల్ తో పాటుగా మరో ఇద్దరు నేతలు సైతం రాజ్యసభ కోసం పోటీ పడుతున్నారు. దీంతో.. చివరి నిమిషంలో అనూహ్య మార్పులు జరిగితే మినహా.. ఈ సీటు బీజేపీకి దక్కటం ఖాయంగా కనిపిస్తోంది.

## మహిళ ఛాతిని తాకడం అత్యాచారం కాదన్న న్యాయమూర్తి... కేంద్ర మంత్రి ఆగ్రహం



న్యూఢిల్లీ : మహిళ ఛాతిని తాకడం అత్యాచారం కిందకు రాదని అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తీర్పు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని, దీనిని పునఃపరిశీలించాలని సుప్రీంకోర్టును ఆమె కోరారు. ఇలాంటి తీర్పుల వల్ల సమాజంలోకి తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉందని కేంద్ర మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.2021 నవంబర్ నాటి లైంగిక వేధింపుల కేసు విచారణ సందర్భంగా అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ మిశ్రా చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఆయన వ్యాఖ్యలు నిందితులకు అనుకూలంగా ఉన్నాయని విమర్శలు వెల్లువెత్తాయి.ఉత్తర ప్రదేశ్‌లోని కసగంజ్ ప్రాంతానికి చెందిన ఒక మహిళ, తన 11 ఏళ్ల కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగి వస్తుండగా అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు వారిని వెంబడించారు. బాలికను ఇంటి వద్ద దింపుతామని నమ్మించి ద్విచక్ర వాహనంపై ఎక్కించుకున్నారు. మార్గమధ్యలో ఆ యువకులు బాలికపై అత్యాచారానికి ప్రయత్నించారని, అసభ్యంగా తాకుతూ వేధింపులకు గురి చేశారని ఆరోపణలు ఉన్నాయి. బాలిక కేకలు వేయడంతో అటుగా వెళుతున్న కొందరు రావడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు.బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ అలహాబాద్ హైకోర్టుకు చేరింది. ఇటీవల విచారణ జరిపిన జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ మిశ్రా, మహిళ ఛాతిని తాకినంత మాత్రాన అది అత్యాచారం కిందకు రాదని పేర్కొన్నారు. నిందితులకు అనుకూలంగా తీర్పు వెలువరించారు. ఈ తీర్పుపై కేంద్ర మంత్రి తీవ్రంగా స్పందిస్తూ, దీనిని పరిశీలించాలని సుప్రీంకోర్టును కోరారు.

## పోసానికి ఊరట... సీఐడీ కేసులో బెయిల్ మంజూరు



అమరావతి: ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఊరట కలిగింది. గుంటూరు కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. సీఐడీ నమోదు చేసిన కేసులో పోసానికి బెయిల్ లభించింది. పోసాని బెయిల్ పిటిషన్‌పై గుంటూరు కోర్టు బుధవారం విచారణ జరిపి తీర్పును శుక్రవారానికి వాయిదా వేసింది. తిరిగి నేడు విచారణ జరిపి బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసాని, తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ న్యాయవాదుల ద్వారా సీఐడీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై కోర్టు తీర్పును వాయిదా వేసింది.కాగా, పోసానిని ఫిబ్రవరి 26న హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. ఏపీలో ఆయనపై 19 కేసులు నమోదైనట్టు తెలుస్తోంది. అవార్డులకు సంబంధించిన సినీ పరిశ్రమలో విద్వేషాలు రగిల్చే వ్యాఖ్యలు చేశారని... చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయనపై ఫిర్యాదులు అందడంతో కేసులు నమోదు చేశారు.

## అరెస్టు చేయవద్దు, కానీ: యాంకర్ శ్యామలకు హైకోర్టులో ఊరట



అమరావతి: తెలుగు యాంకర్ శ్యామలకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఆమెను అరెస్టు చేయవద్దని హైకోర్టు పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో పోలీసులు విచా రణను కొనసాగించవచ్చునని, శ్యామల విచారణకు సహకరి ంచాలని ఆదేశించింది. సోమవారం నుండి పోలీసుల ఎదుట విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది.బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కేసులో యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో సుమారు 11 మందిపై కేసులు నమోదు కాగా, వారందరినీ పోలీసులు విచారణకు పిలుస్తున్నారు. శ్యామల విచారణకు గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో శ్యామల హైకోర్టును ఆశ్రయించారు.బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి తనపై నమోదైన కేసును కొట్టివేయాలని ఆమె హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం పై ఆదేశాలు ఇచ్చింది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# పంట నీటి కుంటలు యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలి: జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 21: పల్లె పండుగ, పంట నీటి కుంటల నిర్మాణంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ అమరావతి నుంచి శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. భవిష్యత్తులో నీటి ఎద్దడిని తట్టుకోవడానికి పంట నీటి కుంటలు నిర్మించాలని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1.55 లక్షల పంట నీటి కుంటలు జూన్ నెల చివరిలోగా నిర్మించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. కేవలం నిరుపేదలకు మాత్రమే ఉపాధి హామీ పథకం ద్వారా పారదర్శకంగా పనులు కల్పించాలన్నారు. పండ్ల తోటల సాగు విస్తీర్ణం ఏడాదిలో ఒక లక్ష ఎకరాలకు పెరగాలన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో నిర్దేశించిన మేరకు సిసి రోడ్లు, గోకులాలు నిర్మించాలని అధికారులకు సూచించారు. అనంతరం అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. బాపట్లలోని 276 గ్రామపంచాయతీలలో 4,000 పంట నీటి కుంటలు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందని కలెక్టర్ చెప్పారు. శనివారం అన్ని ప్రాంతాలలో నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో నీటి ఎద్దడి నుంచి రైతులను కాపాడటానికి పంట నీటి కుంటలు ఎంతో ఉప యుక్తం అవుతాయన్నారు. పంట నీటి కుంటల పక్కనే కూరగాయల సాగు చేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ విషయాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పంట నీటి కుంటల నిర్మాణం వేగంగా పూర్తి చేయడానికి అధికారులు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. ఇప్పటికే అధికారికంగా 1,524 పంట నీటి కుంటలు మంజూరు కాగా పనులు జరుగుతున్నాయన్నారు. తక్షణమే అనువైన ప్రాంతాలను ఎంపిక చేసి ఏప్రిల్ 8వ తేదీ నాటికి 92% పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 878 గోకులాల షెడ్ లు మంజూరు కాగా, ప్రస్తుతం 551 గోకులాల షెడ్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. పల్లె పండుగ కార్యక్రమం కింద 881 సిసి రోడ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారుల ద్వారా 157.5 కిలోమీటర్ల మేర సిసి రోడ్లు నిర్మాణం జరుగుతుందన్నారు. రూ.103.1 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రహదారులు లక్ష్యం మేరకు ఏప్రిల్ 15వ తేదీ లాగా పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తిచేసిన సిసి రోడ్లన్నిటిని ఉగాది పండుగ రోజు ప్రారంభించాలన్నారు. పనులలో జాప్యం ఉండరాదని పలు సూచనలు చేశారు. 241 అంగన్వాడి కేంద్రాల భవనాలకు చిన్న చిన్న మరమ్మతు పనులు చేపించాలని పిఆర్ ఇంజినీర్లను ఆదేశించారు. మరమ్మతులతో పాటు పెయింటింగ్ పనులు చేయించాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులలో దొంగ మస్టర్లు వేయడం వంటివి చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఉపాధి హామీ పనులపై పర్యవేక్షణ, నిఘా మరింత పెరగాలన్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉపాధి హామీ పథకం కూలీలతో పనులు చేయించరాదన్నారు. వడ దెబ్బ తగలకుండా పని ప్రదేశాలలో షెడ్లు వేయించాలని, తాగనీటి సౌకర్యం కల్పించాలని, ప్రథమ చికిత్స కిట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. తాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా తాగునీటి చెరువులు, యంత్రాల చిన్న చిన్న మరమ్మతు పనులు, బోర్ల మరమ్మతు పనులు పంచాయతీ నిధులతో చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 12,500 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల గృహాలన్నింటిలో వ్యక్తిగత మరుగుదొడ్లను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులతో నిర్మించాలన్నారు. రహదారుల వెంట చెత్త కనపడితే సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. చెత్త సంపద కేంద్రాలు సమర్థంగా నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటి నుంచే తడి, పొడి చెత్త వేరుపరచడంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించాల్సిన బాధ్యత గ్రీన్ అంబాసిడర్ లపై ఉందన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు సమర్థంగా నిర్వహించాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. పింఛన్ పంపిణీలో ఐ వి ఆర్ ఎస్ విధానం ద్వారా 1,125 ఫిర్యాదులు ప్రజల నుంచి వచ్చాయని కలెక్టర్ చెప్పారు. ఫిర్యాదులిచ్చిన వారి వద్దకు వెళ్లి ఫిర్యాదులపై విచారించాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేకంగా అధికారులను నియమించామన్నారు. ప్రజల సంతృప్తి స్థాయి పెరగడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాల న్నారు. సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలు ఈనెల 31 తో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి విజ్ఞప్తి మేరకు జిల్లా గీతం పాడనున్న ప్రముఖ గాయకుడు "మనో"




రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 21: బాపట్ల జిల్లా గీతాన్ని పాడాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చేసిన విజ్ఞప్తి మేరకు ప్రముఖ గాయకులు మనో నాగుర్ బాబు శుక్రవారం జిల్లా కలెక్టర్ ను ఆయన చాంబర్లో కలిశారు.. చందోలు బంగ్లాముఖి దేవాలయానికి వెళ్తూ, మార్గమధ్యం లో ఆయన కలెక్టర్ ను కలిశారు. కలెక్టర్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. వారిరువురు 10 నిమిషాల పాటు జిల్లా గీతం పై చర్చించుకున్నారు. కలెక్టర్ కోరిక మేరకు బాపట్ల జిల్లా గీతాన్ని ఆలపించడానికి మనో అంగీకరించారు. బాపట్ల జిల్లా గీతాన్ని తయారు చేయాలని గత ఏడాది కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, భావపరి పుస్తకోద్యమ సమితి వారు బాపట్ల చరిత్ర ప్రతిబింబించే విధంగా జిల్లా గీతాన్ని రచించాలని రచయితలకు విజ్ఞప్తి చేస్తూ పోటీ నిర్వహించారు. ఈ పోటీలకు 10 ఎంట్రీలు వచ్చాయి. వీటిని అప్పటి జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలించి, భావపురి రచయుతల సంఘం కార్యదర్శి నందిరాజు విజయ్ కుమార్ రచించిన గీతాన్ని బాపట్ల జిల్లా గీతంగా ఎంపిక చేశారు. బాపట్ల జిల్లా విశిష్టతపై ఫోరం ఫర్ బెటర్ బాపట్ల వారు ప్రచురించిన కరపత్రాన్ని కలెక్టర్ ద్వారా మనోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, కాకు మాను గురుకుల పాఠశాల సంగీత ఉపాధ్యాయుని అచ్యుతుని నాగపూర్ణ రమాదేవి, పుస్తకోద్యమ సమితి కార్యదర్శి జీవీ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు అంకిత భావంతో విధులు నిర్వహించాలి: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 21: పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరు అంకిత భావంతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. శుక్రవారం బాపట్ల జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో పోలీస్ సిబ్బంది నిర్వహించిన కవాతుకు జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వీక్షించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి వున్న శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికార్నులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ నిర్వహించే విధులలో ప్రిజనర్ ఎస్కార్ట్ విధులు కీలకమైనవన్నారు. ఎస్కార్ట్ విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విధులలో నిర్లక్ష్యం వ్యవహరించినా, ప్రలోభాలకు లోనైన ఉపేక్షించబోమని హెచ్చరించారు. పోలీస్ శాఖ ప్రతిష్ట భంగం వాటిల్లే విధంగా సిబ్బంది వ్యవహరిస్తే వారిపై శాఖావరమైన కఠిన చర్యలు తీస్తుకుంటా మన్నారు. క్రమశిక్షణ అనేది పోలీస్ శాఖకు పునాది రాయి లాంటిదన్నారు. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో మెలుగుతూ పై అధికారుల ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వహిం చాలన్నారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణ క్లిష్టతరమై నదని, అంతే భాద్యతాయు తమైనదని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో అహర్నిశలు కృషి చేసే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నామ న్నారు. విధినిర్వహణలో శాఖ పరంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఎంత కాలంగా పెండింగ్లో ఉన్న పలు సమస్యలను సిబ్బంది తెలియపరచగా వెంటనే ప్రతి సమస్య గురించి కూలంకషంగా చర్చించి సంబంధిత అధికారులను సమస్యలను పరిష్కారం చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.డి.ఎస్.పి విజయసారది, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సిఐఎస్ఎఫ్ నిర్వహిస్తున్న ర్యాలీకి ఘనస్వాగతం పలికిన జిల్లా పోలీసులు




రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 21: యువత మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలి అనే నినాదాలతో ప్రజలను చైతన్య పరుస్తూ కలకత్తా నుండి కన్యాకుమారి వరకు జరుగుతున్న సిఐఎస్ఎఫ్ విశాఖపట్నం సిబ్బంది నిర్వహిస్తున్న సైకిల్ ర్యాలీ శుక్రవారం బాపట్ల జిల్లాలో ప్రవేశించి జాతీయ రహదారి 216 మార్గంలో పెనుమూడి వారధి నుండి చీరాల వరకు జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ సిబ్బంది వారిని సాదరంగా ఆహ్వానించి దారి పొడవున తగిన ఏర్పాట్లు చేసినారు. ఈ సందర్భంగా బాపట్ల డి.ఎస్.పి రామాంజనేయులు మాట్లాడుతూ




జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న సిఐఎస్ఎఫ్ సిబ్బందికి ఘన స్వాగతం పలికి, తగిన ఏర్పాట్లు చేయటం జరిగిందని, మార్చి 10న సిఐఎస్ఎఫ్ రైసింగ్ డే ని పురస్కరించుకొని సముద్రతీర ప్రాంతమైన కలకత్తా నుండి కన్యాకుమారి వరకు తీర ప్రాంత భద్రత, భేటీ బచావో బేటి పడావో, ఫిట్ ఇండియా, శుభ్రత పరిశుభ్రత, యువత మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలి అనే ఈ ఐదు నినాదాలతో వారు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ రోజున జిల్లాలో ప్రవేశించడం జరిగిందని వీరు చేస్తున్న ఈ మంచి కార్యక్రమానికి మద్దతుగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని జిల్లా డిఆర్ఓ గంగాధర్ గౌడ్ బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారని తెలిపారు. విశాఖపట్నంలోని హెచ్‌పీసీఎల్ విఆర్ వైజాగ్ కమాండెంట్ హర్షిత్ ధైవానంద్ మాట్లాడుతూ ప్రతిరోజు 150 కిలోమీటర్ల వరకు సైకిల్ ర్యాలీ చేస్తున్నామని మొత్తం 85 మంది సభ్యులలో 8 మంది మహిళలు కూడా ఉన్నారని ఈరోజు బాపట్ల జిల్లాలో దారి పొడవునా ప్రజలు కూడా సాదరంగా ఆహ్వానం పలికారని పోలీస్ సిబ్బందికి కావాల్సిన ఏర్పాటు చేసినారని మేము చేస్తున్న కార్యక్రమంలో ప్రోత్సాహం అందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి గారికి ధన్యవాదాలు తెలిపారు.

# బాపట్ల పార్లమెంట్ స్థాయిలో జరిగిన రైల్వే అభివృద్ధి పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ తోనే సాధ్యం: పఠాన్ రాజేష్



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 21: బాపట్ల పార్లమెంట్ స్థాయిలో రైల్వేశాఖనుండి ఎన్నో ప్రజా ప్రాయోజిక కార్యక్రములు చేస్తున్న నాయకుడు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అని గుంటూరు డివిజన్ రైల్వే ప్రయాణికుల కమిటి మెంబెర్ పఠాన్ రాజేష్ అన్నారు. శుక్రవారం స్థానిక రైల్వేస్టేషన్ మొత్తం పర్యటించి ఇటీవల జరిగిన అభివృద్ధిపనులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు లోకసభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ బాపట్ల లో రైల్వే గూడ్స్ రవాణా కోసం రైల్వే శాఖ అనుమతులు పొంది మంజూరు చేయించటం, నిజాంపట్నం చీరాల వాడరేవు పోర్ట్ అభివృద్ధి కోసం బాపట్ల రేపల్లె కు సరికొత్త రైల్వే లైన్ మంజూరు చేయించారు, అలాగే రైల్వేకు నష్టం లేకుండా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా బెంగళూరు అమృత్సర్, పాట్న, బెంగళూరు ,ఢిల్లీ, బెంగళూరు ,చార్మినార్ జనసెతబ్ది ఎక్సప్రెస్, నిలుపుదల కోసం రైల్వే శాఖ అనుమతులు కోరారని, ఇంతటి సమర్థుడు అయిన నాయకుడికి కేంద్రమంత్రి గా అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కోరుతున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నక్క ప్రకాష్,గవిని ప్రసాద్, జ్యోతి ప్రసాద్, నర్రాకొండలు, బీమా కోటేశ్వరరావు పాల్గొన్నారు

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# పార్టీలకు అతీతంగా .. అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్



కాకినాడ రూరల్: (రాయల్ జర్నలిజం)మార్చి , 21 :సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని కో ఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి అనంత లక్ష్మి దంపతులు అన్నారు.ని యోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు శుక్రవారం కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.సుమారు 72 మందికి పైగా తమ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసుకున్నారని వారిలో 22 మందికి సుమారు రూ.18 లక్షలు సీఎం సహాయ నిధి చెక్కులు వచ్చాయన్నారు. వీటితో పాటు రూ.7,28,361లు మొత్తంగారూ.25,28361లు చెక్కులు అందిం చామని, 41 మందికి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని త్వరలోనే వాటిని కూడా లబ్ధిదారులకు అంది స్తారని అన్నారు.ఈ నేపథ్యంలో నేమం గ్రామానికి చెందిన ములస శ్రీనివాస్ కి రూ.31,377 లు, కొప్పిశెట్టి మెరియ్య రూ .1,42, 296లు,తూరంగి గ్రామానికి చెందిన సూరడ లక్ష్మణ్ రావు కి రూ.57,205 లు, కరప మండలం పేపకాయల పాలెం కి చెందిన సలాది రాము రూ.1,61000 లు, కరప వలసపాకల గ్రామానికి చెందిన వాసంసెట్టి నాగ భీమా శంకర్ కి రూ.26,776 లు, రమణయ్య పేట గైగోలుపాడు కి చెందిన గుబ్బల అప్పారావు కి రూ.73,075లు, 50డివిజన్ కి చెందిన వాసంశెట్టి శ్రీను కి రూ.51,309, 2వ డివిజన్ చెందినగుడాల సూరిబాబు కి రూ.1, 01914లు , గైగోలుపాడు కి చెందిన కొప్పిశెట్టి దుర్గా వీరేంద్ర రాజ్ కి రూ .83,409 లు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చెక్కు లు అందుకున్న వారు మాట్లాడుతూ... వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన పిల్లి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజారోగ్య పరిరక్షణకొరకు ఆర్థిక భరోసా కల్పించిన కూటమి ప్రభుత్వం





రాయల్ జర్నలిజం(అద్దంకి) మార్చి: ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా ఇచ్చిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరు లో మంత్రి గొట్టిపాటి శు క్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ప్రజావేదిక నిర్వహించారు. ముందుగా 80 మంది లబ్ధిదారులకు రూ.39 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. వీటితో పాటు రూ.9 లక్షల విలువైన ఎల్వోసీలను ఇద్దరికి అందజేశారు. అనంతరం ప్రజా వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యలను తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి వాటిని వెంటనే పరిష్కరిం చాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... అనారోగ్య సమస్యల వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితులు తల్లకిందులవుతాయని, ఆస్పత్రుల ఖర్చులతో కొన్ని కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతాయిని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపధ్యంలోనే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత బడుగు, బలహీన, అల్పాదాయ వర్గాల ఆరోగ్య రక్షణకు చర్యలు చేపట్టామని వివరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వందలాది మందికి ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోనే ఇప్పటి వరకు 439 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి చేకూరిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. తెలుగుదేశం పార్టీని బలోపేతం దిశగా సాధికార సారథులు మరింత కృషి చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో సాధికార సారథులు పార్టీ గెలుపుకు ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ అవసరమో వారికి తెలుసని చెప్పారు. పథకాలు అందని వారికి, సీఎంఆర్ఎఫ్ అవసరమైన వారిని సాధికార సారథులే గుర్తించి వారికి లబ్ధి చేకూర్చాలన్నారు. నియోజకవర్గంలో ఉన్న మొత్తం 4,500 మంది సాధికార సారథులను పార్టీ సభ్యులు కూడా సమన్వయం చేసుకుని గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. నెలలో ఒక రోజు అందరూ కలిసి సమావేశం అయ్యి అన్ని విషయాలూ చర్చించాలని చెప్పారు. అదే విధంగా సాధికార సారథులను ఎవరూ తక్కువ చేయకూడదని, గత ఎన్నికల్లో వారంతా క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించారని గుర్తు చేశారు. ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తే తెలుగు దేశం పార్టీకి ఎదురు ఉండదని తెలిపారు.

# ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఆరవ సైన్స్ ఎగ్జిబిషన్ "సై-లాండ్" - 2025



కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 21 :ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ఆరవ సైన్స్ ఎగ్జిబిషన్ "సై-లాండ్"- 2025 కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించినట్లు ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్.నాయుడు తెలిపారు.శాస్త్ర సాంకేతిక విజ్ఞానం పెంపొందించి, నూతన ఆవిష్కరణలు జరిగే విధంగా విద్యార్థులలో సరికొత్త ఆలోచనలు రేకెత్తించే సైన్స్ ఎగ్జిబిషన్ "సై-లాండ్" రెండు రోజుల కార్యక్రమం ఆదిత్య కళాశాల క్రీడా మైదానంలో ఘనంగా ప్రారంభమైంది.ఆదిత్య కళాశాలలో బి ఎస్ సి, బీ కాం,ఎమ్మెస్సీ చదువుతున్న విద్యార్థులు బృందాలుగా ఏర్పడి వారి ఆలోచనలకు సాంకేతికతను జోడించి వారు రూపొందించిన ప్రాజెక్టులను సైన్స్ ఎగ్జిబిషన్ "సై-లాండ్" లో ప్రదర్శించారు. కంప్యూటర్ సైన్స్,డేటా సైన్స్,కృత్రిమ మేధ ,భౌతిక,రసాయన, జీవ,గణాంక శాస్త్రం, ఎలక్ట్రానిక్, కామర్స్ విభాగాల్లో 170 ప్రాజెక్టులను రూపొందించి, సమాజానికి వాటి ఉపయోగాలను వివరించారు.జ్యోతి ప్రజ్వలన ప్రార్థన గీతంతో ప్రారంభమైన సైన్స్ ఎగ్జిబిషన్ "సై-లాండ్" కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా అభ్యసించినప్పుడే పరిపూర్ణం అవుతారని అన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో అధునాతన ప్రయోగశాలలు ఉన్నాయని తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్ జ్ఞాన వినిమయ కేంద్రం అని అన్నారు.విద్యార్థులు పరిశోధకులుగా ఎదగాలని అందుకు ఈ విధమైన సైన్స్ ఎగ్జిబిషన్స్ ఉపయోగపడతాయని అన్నారు.విద్యార్థులు రూపొందించిన నూతన ప్రయోగాలు తక్కువ ఖర్చుతో సమాజహితంగా ఉన్నాయని అన్నారు. రెండు రోజులు జరిగే ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ను వివిధ కళాశాలల విద్యార్థులు సందర్శిస్తారని,అందుకు తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. అన్ని రకాల విద్యా ప్రమాణాలు కలిగి ఉండడం వలన కళాశాలకు న్యాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్,స్వయం ప్రతిపత్తి హోదా వచ్చిందని తెలిపారు. ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులను వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను మరియు అధ్యాపకులను అభినందించారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టి-హబ్ సీఈఓ నీలం బాబ్జి రిబ్బన్ కత్తిరించి " సైలాండ్ సైన్స్ ఎగ్జిబిషన్' ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ పాఠ్య పుస్తకాల జ్ఞానంతో పాటు,ఆచరణాత్మక విజ్ఞానం పెంపొందించడానికి ఈ విధమైన కార్యక్రమాలు మేలు చేస్తాయని అన్నారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు సమాజానికి చాలా ఉపయోగపడతాయని అన్నారు.విద్యార్థులు పరిశోధన రంగం పట్ల ఆసక్తి చూపాలని అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన క్రియాటివో ప్రాజెక్ట్ డైరెక్టర్ పి ఎస్ ఆర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందు ఉండడం అభినందనీయమని అన్నారు. ఆరు సంవత్సరాలుగా సై-లాండ్" సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం హర్షించదగ్గ విషయమని,ఎంతో మంది నూతన పరిశోధకులకు ఇలాంటి కార్యక్రమం నాంది పలుకుతుందని అన్నారు.ఉత్తమ ప్రాజెక్టు రూపొందించిన విద్యార్థులను అభినందించారు. "సై-లాండ్" సైన్స్ ఎగ్జిబిషన్ లో ఫేక్ న్యూస్ డిటెక్టింగ్, ఆన్లైన్ కార్ పార్కింగ్, రోబో హ్యాండ్, బ్లాక్ హోల్ థియరీ, బిజినెస్ ఫోర్ కాస్టింగ్, బయోగ్యాస్,ఆర్గానిక్ వేస్ట్ నుండి ఇథనాల్ తయారు చేయడం, సముద్ర జలాల నుండి ఇంధనాన్ని తయారు చేయడం, సోయా మిల్క్ తయారీ, మిల్క్ ప్లాస్టిక్ , లేజర్ హోం సెక్యూరిటీ, మెగా మార్టు చార్టు బాట్ వంటి ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి,ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి సైన్స్ ఎగ్జిబిషన్ "సై-లాండ్" ను నిర్వహించిన సైన్స్ విభాగాల అధ్యాపకులను, ఎగ్జిబిషన్ కో-ఆర్డినేటర్ ఎన్.మూర్తి ని,క్లబ్ కో-ఆర్డినేటర్స్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డీన్ సిద్ధార్థ రెడ్డి,కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వి ఎస్ ఎన్.కుమార్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అధికారులు పాత్రే కీలకం

## అధికారులతో సమావేశమైన పంచాయతీ ఛాంపియన్స్.




**జగ్గయ్యపేట:** గౌరవ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని తలపెట్టిన వికసిత్ పంచాయతీలో భాగంగా పంచాయతీ ఛాంపియన్ జగ్గయ్యపేట రూరల్ మండలం, మండల పరిషత్ అభివృద్ధి అధికారినితిన్ కి మరియు ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ %ూ%. తారాచంద్ కి గ్రామంలోని పలు సమస్యల మీద మెమరాండం ఇవ్వటం జరిగింది, ముఖ్యంగా డ్రింకింగ్ వాటర్ లో భాగంగా చేతిపంపులు మరమ్మత్తులు ,కొత్తవి ఏర్పాటు చేయటం శానిటేషన్ లో భాగంగా సైడ్ కాలువ నిర్మాణం మురికి కాలువలు మురికి తీయటం , గ్రామాల్లో కుక్కలు కోతులు బెడత .పవర్ సప్లై భాగంగా లో వోల్టేజ్ ఉన్న ప్రాంతాలు మరియు ట్రాన్స్ఫార్మర్ అవసరం ఉన్న ప్రాంతాలు ఏర్పాటు చేయడం గురించి మరియు అనేక సమస్యల గురించి వారికి వివరించడం జరిగింది వారు కూడా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, గ్రామాల అభివృద్ధికి పంచాయతీ ఛాంపియన్స్ కీ రోలు పోషిస్తున్నారని అభినందించారు.

# ఘనంగా నారా దేవాన్ష్ జన్మదిన వేడుకలు




కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 21 : సీఎం చంద్రబాబు మనుమడు, లోకేష్ బ్రాహ్మణి దంపతుల తనయుడు దేవాన్ష్ జన్మదిన వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకురి సాయిరాం వర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఫణీంద్ర, పశ్చిమగోదావరి జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు శివరామకృష్ణ, జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్, నగర ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు, ఫౌండేషన్ మహిళా అధ్యక్షులు మద్దాలి అన్నపూర్ణ,తదితరులు స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.చిన్నారులతో కేక్ కట్ చేయించి మిఠాయిలు పంపిణీ జరిగింది. అనంతరం పౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకురి సాయిరాం వర్మ ఏర్పర్చిన చికెన్ బిర్యాని అన్న ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీ ద్వారా 1023వ రోజు పేదలకు చికెన్ బిర్యాని కల్పించారు. అదేవిధంగ ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ ఏర్పరచిన ఐదు కేజీలు రైస్ బస్తాలను పేదలకు పంపిణీ చేశారు. మండపాక సుబ్బు మాట్లాడుతూ నారా దేవాన్ష్కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడ్స్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రమణ అడపా జగదీష్ ఫిరోజ్ ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని మహిళలకు స్వయం ఉపాధి పథకాలను ప్రవేశ పెట్టాలి

## దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్




ఏలూరు రాయల్ జర్నలిజం. శుక్రవారం ఉదయం దళిత సేన రాష్ట్ర కార్యాలయం ఏలూరులో ఇటీవల ఏలూరు నగరం దళిత సేన ఆధ్వర్యంలో లావేటి ప్రవల్లిక టీచరుగా మూడు నెలలు కాలం కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు దళితసేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్, దళిత సేన ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ, దళిత సేన ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శిఖకొల్లు స్టాలిన్ కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్స్ అందజేశారు ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి వారికి ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేయాలని మరియు వారి ఆర్థిక అభివృద్ధికి సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని అదేవిధంగా మహిళలకు స్వయం ఉపాధి పథకాలను ప్రవేశపెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేశారు.

# అమరావతిలో కొత్తగా ఫేమస్ హోటల్ నిర్మాణం..



అమరావతి :ఏపీ రాజధాని అమరావతి పనుల్ని ప్రారంభించి వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. పలు విద్యాసంస్థలు, ప్రముఖ కంపెనీలు రాజధానిలో ఏర్పాటు చేసేందుకు సుముఖంగా ఉన్నాయి. ఈ క్రమంలో మరో ఫేమస్ హోటల్‌ను అమరావతిలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వం దగ్గరకు ప్రతిపాదనలు వచ్చాయి.. అమరావతితో పాటుగా మరో మూడు చోట్ల కూడా తమ హోటల్స్ ఏర్పాటు చేస్తామని సదరు సంస్థ తెలిపింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతిపై దృష్టి పెట్టింది.. త్వరలోనే పనుల్ని ప్రారంభించనుంది. భవనాలు, రోడ్ల నిర్మాణ పనుల్ని ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని భావిస్తోంది. అలాగే అమరావతికి కూడా పెట్టుబడుల్ని, ప్రముఖ కంపెనీలను ఆహ్వానిస్తోంది. ఈ క్రమంలో అమరావతిలో మరో హోటల్ నిర్మాణానికి ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. అమరావతిలో ఐఆర్‌సీటీసీ (ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్) బడ్జెట్ హోటల్ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. అమరావతిలో తమకు 2, 3 ఎకరాల భూమి కేటాయిస్తే 125 గదులతో హోటల్ నిర్మాణం చేస్తామని ఐఆర్‌సీటీసీ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. దీని కోసం రూ. 50 కోట్లు కేటాయించనున్నట్లు ఐఆర్‌సీటీసీ తెలిపింది. ఈ మేరకు ఐఆర్‌సీటీసీ ప్రతిపాదనను ప్రభుత్వం సీఆర్డీయే పరిశీలనకు పంపించింది. అలాగే విశాఖపట్నం, తిరుపతి, రాజమహేంద్రవరంలో కూడా హోటళ్లను నిర్మించాలని ఐఆర్‌సీటీసీ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

'అమరావతి చిత్ర కళా వీధి' పోస్టర్‌ను ఆవిష్కరించిన పవన్ కళ్యాణ్

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో 'అమరావతి చిత్ర కళా వీధి' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రత్యేకమైన కళా ఉత్సవం ఏపీలోని కళాకారులందరికీ ఆశాకిరణంలా నిలుస్తుందన్నారు పవన్. 'ప్రతిభావంతులైన కళాకారులు వారి కళను ప్రదర్శించడానికి, గుర్తింపు పొందడానికి ఒక వేదికను అందించడంలో తన పూర్తి మద్దతు ఉంటుంది' అన్నా. వచ్చే నెల (ఏప్రిల్) 4న రాజమహేంద్రవరంలోని లాలాచెరువు రోడ్డులో రాష్ట్రంలో మొదటిసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కళాకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి.. వారి కళాఖండాలను ప్రదర్శించి, విక్రయించడానికి, కళాభిమానులతో ప్రత్యక్ష సంభాషణకు ఈ వేదిక అవకాశం కల్పిస్తుంది అంటున్నారు.

కేంద్ర ఆర్థిక శాఖ డైరెక్టర్‌గా లయ మద్దూరి

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 2010వ బ్యాచ్ అస్సాం కేడర్ ఐఏఎస్ అధికారి లయ మద్దూరి కేంద్ర ఆర్థిక శాఖ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈమె సొంత రాష్ట్రం ఏపీ కాగా.. ప్రస్తుతం అస్సాం రాష్ట్ర ప్రభుత్వంలో సెక్రెటరీ హోదాలో పనిచేస్తున్నారు. ఆమెను తాజాగా కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగంలో డైరెక్టర్‌గా నియమిస్తూ సిబ్బంది వ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీచేసింది. లయ ఐదేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. ఆమెను తక్షణం అస్సాం ప్రభుత్వ విధుల నుంచి రిలీవ్ చేయాలని సిబ్బంది వ్యవహారాల శాఖ ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది.ఇటు ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి గుంటూరు జిల్లా రెంటచింతల మండలం గోలి గ్రామ పరిధిలోని జెట్టిపాలెంలో పరాశక్తి సిమెంట్ ఇండస్ట్రీస్‌కు చెందిన సున్నపురాయి లీజు విస్తీర్ణంలో 13.899 హెక్టార్లు తొలగిస్తూ ప్రభుత్వం గురువారం సవరణ ఉత్తర్వు జారీ చేసింది.

# తిరుమల పవిత్రతను దెబ్బతీయడమే, ఆ రెండు హోటల్స్‌కు షాక్..

అమరావతి :గత కొంతకాలంగా రెండు హోటల్స్ విషయంలో టీటీడీపై విమర్శలు వచ్చాయి. ఇటీవల కొంతమంది సాధువులు, హిందూ సంఘాలు ఆందోళనలకు కూడా దిగిన సంగతి తెలిసిందే. అయితే టీటీడీ హోటల్స్ విషయంలో సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది.. ఆ హోటల్స్‌కు కేటాయించిన భూమిని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపింది.తిరుమల పవిత్రతను దెబ్బతీయడమే.. ఆ హోటల్‌కు కేటాయించిన భూమిని రద్దు చేస్తున్నట్లు టీటీడీ తెలిపింది.. ఈ మేరకు ఏపీ హైకోర్టులో అఫిడవిట్ దాఖలైంది. తిరుపతి రూరల్ మండలం పేరూరు పరిధిలో హోటళ్ల నిర్మాణం కోసం ఒబెరాయ్ గ్రూప్‌నకు గత ప్రభుత్వం 20 ఎకరాలను కేటాయించిన సంగతి తెలిసింది. ఈ హోటల్‌లకు ముంతాజ్ అని పేరు పెట్టడంతో పాటుగా అక్కడ బార్లు, స్పాలు వంటివి ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో గతంలో టీటీడీ తీసుకున్న విమర్శలు వచ్చాయి. గత ప్రభుత్వం ఒబెరాయ్ గ్రూప్ సంస్థకు తిరుపతిలో కేటాయించిన భూమిని రద్దు చేయాలని పలువురు హైకోర్టును ఆశ్రయించారు.ఏపీ సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీశ్రీనివాసానంద స్వామీజీ, తిరు క్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు టి.ఓంకార్‌లు హైకోర్టులో వేర్వేరుగా పిల్స్ దాఖలు చేయగా హైకోర్టులో ధర్మాసనం విచారణ చేస్తోంది. గతంలో విచారణ సందర్భంగా.. రాష్ట్రప్రభుత్వం, టీటీడీ ఈవో, పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తుడా వైస్ ఛైర్మన్, ఒబెరాయ్ గ్రూప్ హోటళ్ల ఎండీ, అదే గ్రూపునకు చెందిన ముంతాజ్ , ట్రైడెంట్ హోటళ్ల ఎండీలకు నోటీసులు జారీ చేసి పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈమేరకు తాజాగా టీటీడీ ఈవో జే శ్యామలరావు ఈ పిల్స్‌కు సంబంధించి అఫిడవిట్ దాఖలు చేశారు.. పలు కీలక అంశాలను అందులో ప్రస్తావించారు.' గత ప్రభుత్వం తిరుపతిలో హోటల్స్ నిర్మించేందుకు ఒబెరాయ్ గ్రూప్‌నకు.. కేటాయించిన 20 ఎకరాలను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ.. టీటీడీ పాలకమండలి గతేడాది తీర్మానం చేసింది. ఒబెరాయ్ సంస్థ నిర్మించే ముంతాజ్ హోటల్స్, ట్రైడెంట్ ఫైవ్‌స్టార్ హోటళ్లలో విలాసవంతమైన విల్లాలతోపాటు బార్లు, లాంజ్, పార్టీహాళ్లు, స్పా నిర్మించేందుకు గత ప్రభుత్వం అనుమతించింది. ఇది తిరుమల కొండల పవిత్రత, ఆధ్యాత్మికత, హిందూ మత సంప్రదాయాలకు విరుద్ధం. ఒబెరాయ్ గ్రూప్‌నకు కేటాయించిన ఈ 20 ఎకరాల భూమిని రద్దు చేసి తిరుమలకు వచ్చే భక్తులకు వసతి, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు తమకు కేటాయించాలని రెవెన్యూశాఖని కోరుతూ గతేడాది డిసెంబర్లో టీటీడీ లేఖ రాసింది. 2007 జూన్‌లో జీవో 746 ద్వారా తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఏడు కొండలను తిరుమల దివ్య క్షేత్రంగా ప్రకటిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రస్తుత పిల్‌లో తగిన ఉత్తర్వులివ్వాలి' అంటూ టీటీడీ ఈవో జే శ్యామలరావు హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. మరి హైకోర్టు ఈ అఫిడవిట్‌పై ఎలాంటి ఉత్తర్వులు జారీ చేస్తుందో చూడాలి. మొత్తం మీద వివాదాస్పదంగా మారిన హోటల్స్ వ్యవహారంపై టీటీడీ క్లారిటీ ఇచ్చింది.

# ఏపీలో రేషన్‌కార్డులు ఉన్నవారికి కొత్త రూల్.. మార్చి 31లోపు ఇలా చేయండి.. లేకపోతే బియ్యం, సరుకులు కట్

అమరావతి : ఏపీలో ప్రతి నెలా ప్రభుత్వం రేషన్ బియ్యం, ఇతర సరుకుల్ని పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. రేషన్‌కార్డులు ఉన్నవారు ప్రతి నెల ఈ సరుకుల్ని తీసుకుంటున్నారు. అయితే రేషన్‌కార్డులు ఉన్నవారిని అధికారులు అలర్ట్ చేశారు. ఓ ముఖ్యమైన అంశంపై సూచన చేశారు. రేషన్‌కార్డులు ఉన్నవారిలో చాలామంది ఈకేవైసీపీ చేసుకోలేదు.. వెంటనే ఈకేవైసీ చేయించుకోవాలని.. లేకపోతే ఏప్రిల్ 1 నుంచి సరుకుల్ని పంపిణీ చేయరని అధికారులు తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ కార్డులు ఉన్నవారికి ముఖ్యగమనిక.. రేషన్ కార్డుదారులకూ ఈకేవైసీ నమోదు తప్పనిసరి చేశారు. ఒకవేళ ఎవరైనా ఇప్పటికీ ఈకేవైసీ చేయించుకోకుంటే వచ్చే నెల నుంచి రేషన్ బియ్యం పొందేందుకు వీలు లేదని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎన్ఐసీ (జాతీయ సమాచార సంస్థ) ఆధ్వర్యంలో పౌర సరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేసే వాటిలో పారదర్శకత కోసం సాఫ్ట్‌వేర్‌ను అప్డేట్ చేస్తున్నారు. గతంలో రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ లేకపోయినా సరే సరకులు ఇచ్చే వారు. కానీ ఇకపై అలా కుదరదని.. ఈకేవైసీ నమోదు చేసుకున్నవారికే సరుకులు ఇస్తారు. ఈకేవైసీ నమోదు చేసుకోని వారంతా ఈ నెల 31లోగా పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో రేషన్‌కార్డులు ఉన్నవారు కొందరు ఈకేవైసీ చేయించుకోలేదని.. వారు వెంటనే నమోదు చేయించుకోకపోతే ఏప్రిల్‌లో బియ్యం ఇవ్వరు. అయితే ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వివిధ కార్యక్రమాల్లో భాగంగా ఇంటింటికి వెళ్లి ఈకేవైసీపీ చేస్తున్నారు. ఈ విషయాలను గమనించి నమోదు చేసుకోవాలంటున్నారు. రేషన్ కార్డుకు ఈకేవైసీ అనుసంధానం కాని వారి జాబితాలను సిద్ధం చేస్తున్నారు. డీలర్లకు వీరి సమాచారాన్ని అందజేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈకేవైసీ చేసుకోని వారు ఐదేళ్ల నుంచి 60 ఏళ్లలోపు వయసున్న వారు రేషన్ షాపులకు వెళ్లి ఈ-పోస్‌పై వేలిముద్ర వేస్తే.. డీలర్ లాగిన్‌లో ఈకేవైసీ పూర్తి చేసుకోవచ్చని సూచించారు. ఈ విషయాన్ని అందరూ గమనించాలని అధికారులు కోరారు.ఏపీ మార్కెట్ ధరల పర్యవేక్షణ కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ధాన్యంపై రెండు శాతం ఉన్న మార్కెట్ రుసుమును ఒక శాతానికి తగ్గించేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించింది. 'చిరుధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలి.. ప్రస్తుతం 13 జిల్లాల్లో ధరల నివేదిక కేంద్రాలు ఉండగా.. వాటిని 26 జిల్లాల్లోనూ ప్రారంభించాలి' అని మంత్రులు తెలిపారు. 'నిత్యావసర వస్తువుల రవాణాలో ఇబ్బందులను పరిష్కరించాలి' అన్నారు. 'ధాన్యంలో తేమ 17 నుంచి 20 శాతం ఉన్నా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటాము' అన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్.



# తిరుమల శ్రీవారి సేవలో చంద్రబాబు కుటుంబం.. రూ.44 లక్షలు విరాళం



అమరావతి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి లోకేష్ ,కుటుంబ సభ్యులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనార్థం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లారు. చంద్రబాబు మనుమడు దేవాన్ష్? పుట్టినరోజు సందర్భంగా చంద్రబాబు కుటుంబంతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం తరిగొండ వెంగమాంబ అన్నదాన వితరణ కేంద్రంలో చంద్రబాబు కుటుంబసభ్యులతో కలిసి ప్రసాదాలు పంపిణీ చేశారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు పురస్కరించుకుని సతీమణి నారా భువనేశ్వరి, కుమారుడు నారా లోకేష్, కోడలు నారా బ్రాహ్మణితో కలిసి శ్రీవారి సేవలో పాల్గొన్నారు. అనంతరం రంగనాయకులు మండపంలో ఆలయ పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా.. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జే శ్యామలరావులు స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని, శ్రీవారి శేషవస్త్రాన్ని అందజేశారు. అంతకముందు సామాన్య భక్తుల్లా చంద్రబాబు కుటుంబం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ గుండా ఆలయంలోకి ప్రవేశించారు. క్యూ కాంప్లెక్స్ వద్ద చంద్రబాబుకు టీటీడీ ఈవో శ్యామలరావు స్వాగతం పలికారు. ఆలయ మహా ద్వారం వద్ద చేరుకున్న చంద్రబాబుకు శ్రీవారి ఆలయ అర్చకులు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరిలు ఇస్తికఫల్ స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు ధ్వజస్తంభాన్ని స్పృశించి, నమస్కరించి ఆలయ ప్రవేశం చేశారు.తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం.. చంద్రబాబు కుటుంబం తరిగొండ వెంగమాంబ సత్రంలో నారా దేవాన్ష్ పుట్టిన రోజును పురస్కరించుకుని అన్నదానం నిర్వహించారు. చంద్రబాబు, మనవడు దేవాన్ష్ కుటుంబ సభ్యులు భువనేశ్వరి, లోకేష్, బ్రాహ్మణిలతో కలిసి స్వయంగా భక్తులకు ప్రసాదాలు వడ్డించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల నుంచి బయలుదేరి హైదరాబాద్ చేరుకుంటారు. నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబం టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.44లక్షలు విరాళంగా అందజేసింది. అంటే మార్చి 21న తిరుమలలో అన్నప్రసాదం మొత్తానికి అయ్యే వ్యయాన్ని అందజేశారు. నారా దేవాన్ష్ మొదటి పుట్టిన రోజు నుంచి చంద్రబాబు కుటుంబం రూ.44 లక్షలు అన్నప్రసాదం కోసం విరాళంగా అందజేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా ఆ ఆనవాయితీని కొనసాగించారు.. విరాళాన్ని అందజేశారు.

శ్రీవారి కళ్యాణోత్సవం

అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 25వ తేదీ శ్రీవారి కల్యాణం వైభవంగా జరుగనుంది. ప్రతి నెలా శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం 10.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారికి కల్యాణం నిర్వహిస్తున్న విషయం విదితమే. గృహస్తులు(ఇద్దరు) రూ.300/- చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అప్పం, అన్నప్రసాదాలు బహుమానంగా అందజేస్తారు. అలాగే తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మార్చి 24వ తేదీ గజవాహన సేవ వైభవంగా జరుగనుంది. ప్రతినెలా ఉత్తరాషాడ నక్షత్రం సందర్భంగా టీటీడీ గజవాహన సేవను నిర్వహిస్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగా రాత్రి 7 గంటలకు శ్రీ పద్మావతి అమ్మవారు గజ వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించనున్నారు.

# ఏపీలో పింఛన్‌లు తీసుకునేవారికి శుభవార్త.. ఏప్రిల్ 1 నుంచి పక్కా, ఇక నో టెన్షన్.. సరికొత్తగా



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో అవకతవకలకు అవకాశం లేకుండా కీలక నిర్ణయం తీసుకుంది. పింఛన్‌ల విషయంలో అక్రమాలను నియంత్రించేందుకు సరికొత్త ఆలోచన చేసింది. పింఛన్‌ల పంపిణీ కోసం ఎల్-1 స్కానర్లను రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి అందించేలా చర్యలు చేపట్టింది. ఇప్పటికే వీటిని ఆయా గ్రామ సచివాలయాల సిబ్బందికి పంపిణీ చేయగా.. ఏప్రిల్ నెల నుంచి వీటి సాయంతోనే పింఛన్లు అందిస్తారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పింఛన్‌ల పంపిణీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. వేలిముద్రలు పడక లబ్ధిదారులు ఇబ్బందులు, పింఛన్ల పంపిణీలో అవకతవకలకు ఆస్కారం లేకుండా చేసింది. ఈ మేరకు కొత్తగా వేలిముద్రల నమోదు స్కానర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పథకం పింఛన్ల పంపిణీ కోసం ఎల్-0 స్కానర్లు ఉపయోగిస్తుండగా.. వాటి స్థానంలో ఎల్-1 స్కానర్లను తీసుకొచ్చారు. 'ఆధార్ సాఫ్ట్‌వేర్‌ను యూఐడీఏఐ ఆధునికీకరించడంతో పాత పరికరాలు ఉపయోగపడే అవకాశం లేదు. మార్చి 31వ తేదీ తర్వాత ఇవి పనిచేయవు' అని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.34 లక్షల మంది గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి కొత్త ఎల్-1 స్కానర్లను అందించనున్నారు. ఈ మేరకు ఒక్కో పరికరాన్ని రూ.1,989 పెట్టి కొనుగోలు చేశారు. ఈ ఎల్-1 స్కానర్లు అందుబాటులోకి వచ్చేశాయి. రాష్ట్రవ్యా ప్తంగా ఈ ఎల్-1 స్కానర్లను గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి అందిస్తున్నారు. వీటిని ఆయా గ్రామ సచివాలయాల సిబ్బందికి పంపిణీ చేశారు అధికారులు. వచ్చే నెల (ఏప్రిల్) నుంచి కొత్త స్కానర్ల సాయంతో పింఛన్లు అందిస్తారు. ఏప్రిల్ నుంచి ప్రభుత్వం తాజాగా అందజేసిన ఎల్-1 ఆర్డీ పరికరాలతోనే పింఛను పంపిణీ చేస్తారు. ఈ మేరకు యూఐడీఏఐ ఆధార్ సాఫ్ట్‌వేర్‌ను ఆధునికీకరించిన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలో పాత పరికరాలు పనిచేయవు. అయితే ఒకవేళ ఎక్కడైనా పరికరం పనిచేయకపోతే వెంటనే కొత్తది కూడా సమకూర్చేలా ప్లాన్ చేశారు. ఏప్రిల్ 1 నుంచి ఈ కొత్త స్కానర్లతో పింఛన్ పంపిణీ చేస్తారు.అంతేకాదు రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లకు సంబంధించి ఎల్ జీరో ఆర్డీ స్కానర్‌లో వేలిముద్రలు పడక లబ్ధిదారులు ఇబ్బందిపడ్డారు. గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగులు లబ్ధిదారులు వేలిముద్రలు వేస్తున్న సమయంలో ఇబ్బందులు ఎదురయ్యేవి. అలాగే కొన్ని రాష్ట్రాల్లో నకిలీ వేలిముద్రలు రూపొందించి పింఛన్లు పక్కదోవ పట్టిస్తున్నారన్న ఫిర్యాదులు రావడంతో యూఐడీఏఐ (యూనిక్ ఐడింటిఫికేషన్ ఆథారిటీ ఆఫ్ ఇండియా) సరికొత్త ఎల్-1 ఆర్డీ స్కానర్ల వైపు మొగ్గు చూపింది. ఈ పరికరాలను కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం సచివాలయాలకు కొత్త స్కానర్లను అందజేసింది.

# స్పీకర్ కీలక ప్రకటన - జగన్ అనూహ్య నిర్ణయం..!



అమరావతి : ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అవుతోంది. ఇదే సమయంలో ఎన్నికల్లో పరాజయం పాలైన వైసీపీ తిరిగి బలం పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. పార్టీ నియామకాలు పూర్తి చేసి.. జిల్లాల పర్యటనలు ప్రారంభించాలని జగన్ భావిస్తున్నారు. ఇక.. తాడేపల్లిలో ప్రజలు - పార్టీ శ్రేణులను కలిసేందుకు నిర్ణయించారు.ఈ మేరకు జగన్ నివాసం వద్ద ఏర్పాట్లు చేసారు. ఇదే సమయంలో జగన్ అసెంబ్లీకి గైర్హాజరు వేళ స్పీకర్ అయ్యన్న కీలక అంశాలను వెల్లడించారు.

**అసెంబ్లీకి దూరంగా వైసీపీ**

2024 ఎన్నికల్లో 11 సీట్లు గెలిచిన వైసీపీకి ప్రతిపక్ష హోదా దక్కలేదు. కూటమిలో ఉన్న మూడు పార్టీలు ప్రభుత్వంలో ఉండటంతో.. ప్రతిపక్షంగా తమ పార్టీని గుర్తించాలని జగన్ డిమాండ్ చేస్తు న్నారు. ఇదే డిమాండ్ పైన న్యాయ పోరాటం ప్రారంభించారు. కూటమి నేతలు మాత్రం వైసీపీకి ప్రతిపక్ష హోదా సాధ్యం కాదని తేల్చి చెబుతున్నారు. జగన్ మాత్రం తన వాదనకే కట్టుబడి ఉన్నారు. జగన్ తో పాటుగా వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి గైర్హాజరు పైన రాజకీయంగా విమర్శలు వస్తున్నాయి. ఎమ్మెల్యేగా ప్రమాణం, బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజున గవర్నర్ ప్రసంగానికి జగన్ హాజరయ్యారు. ఆ తరువాత సభకు దూరంగా ఉంటున్నారు.

**అయ్యన్న వ్యాఖ్యలు**

తాజాగా అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు కీలక అంశా లను ప్రస్తావించారు. సభలో కొంత మంది సభ్యులు అసెంబ్లీకి వచ్చి హాజరుపట్టికలో సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని తెలిపారు. వీరిలో ముఖ్యంగా వై.బాలనాగిరెడ్డి (మంత్రాలయం), తాటిపర్తి చంద్రశేఖర్ (యర్రగొండపాలెం), వేగం మత్స్యలింగం (అరకు), బి.విరూపాక్షి (ఆలూరు) విశ్వేశ్వరరాజు(పాడేరు), అమరనాథ్‌రెడ్డి (రాజంపేట), దాసరి సుధ (బద్వేలు) ఉన్నారని.. వేర్ వేరు తేదీల్లో హాజరుపట్టికలో వారు సంతకా లు చేసిన ట్లు తన దృష్టికి వచ్చిందని స్పీకర్ చెప్పుకుచ్చారు. దీనికి స్పందనగా ప్రజల సొమ్ము జీతంగా తీసుకుంటూ సభకు రాకుండా సంతకాలు పెట్టడంపై ఎథిక్స్ కమిటీ కి నివేదించాలని జనసేన సభ్యుడు కొణతాల సూచించారు.

**జీతం తీసుకోని జగన్**

అదే సమయంలో స్పీకర్ అయ్యన్న జీతాల అంశాన్ని ప్రస్తావించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మినహా, మిగిలిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుం డానే జీతాలు తీసుకుంటున్నట్టు స్వకర్ అయ్యన్నపాత్రుడు చెప్పారు. గవర్నమె ంట్ జీతాలు తీసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. దీంతో ఈ విషయం పైన వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ స్పందించారు. అసెంబ్లీకి హాజరు కాని కాలానికి జీతాల విషయంలో ఇప్పుడు వైసీపీ సభ్యుల్లో చర్చ జరుగుతోంది. జగన్ తరహాలోనే పార్టీ ఎమ్మెల్యేలు జీతం తీసుకోకుడదనే ఆలోచనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ అధినేత తో చర్చించిన తరువాత అధికారికంగా ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది.

# తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన యాంకర్ శ్యామల




అమరావతి : ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి తనపై నమోదైన ఎఫ్ఐఆర్?ను క్వాష్ చేయాలని కోరుతూ ప్రముఖ టెలివిజన్ యాంకర్, వైసీపీ నాయకురాలు శ్యామల తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేశారని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో యాంకర్ శ్యామలపై కేసు నమోదైన విషయం తెలిసిందే. హైకోర్టు నేడు ఆమె పిటిషన్ పై విచారణ జరపనుంది. గేమింగ్, ఐటీ చట్టాలను ఉల్లంఘించే బెట్టింగ్ యాప్ లను ప్రోత్సహించినందుకు పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసిన 11 మంది ప్రముఖులలో శ్యామల కూడా ఉన్నారు. ూఅస్త్రత్ఝ365 అనే ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ కు శ్యామల ప్రమోషన్ చేసినట్లు తెలిసింది.ఈ కేసులో ఉన్నవారి టీవీ యాంకర్ విష్ణుప్రియ, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ రీతూ చౌదరిలను గురువారం పంజాగుట్ట పోలీసులు సుదీర్ఘంగా విచారించిన సంగతి తెలిసిందే. భారతీయ న్యాయ సంహిత, తెలంగాణ రాష్ట్ర గేమింగ్ చట్టం, ఐటీ చట్టం కింద సెక్షన్లను ఉదహరించిన ఎఫ్ఐఆర్.. వినియోగదారులలో ఆర్థిక ఇబ్బందులకు దారితీసే జూదం కార్యకలాపాలను ఈ వ్యక్తులు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించింది.బెట్టింగ్ యాప్ ప్రమోషన్లకు సంబంధించి మనీలాండరింగ్ కోణాలను అన్వేషిస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తులోకి ప్రవేశించింది.బెట్టింగ్ యాప్ లపై ఇటీవల పోలీసులు ప్రత్యేకంగా దృష్టిసారించారు. ఐపీఎస్ అధికారి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేస్తున్న అవగాహన కార్యక్రమం వల్ల బెట్టింగ్ యాప్స్ లో ప్రమోషన్ చేసిన పలువురు ప్రముఖులు వెలుగులోకి వచ్చారు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన యాంకర్లు, నటులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ బెట్టింగ్ యాప్ ల వల్ల చాలా మంది అప్పుల ఊబిలో కూరుకుపోయారు. అప్పుల బాధ భరించలేక కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

# అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేల సంతకాల వెనుక - ఇదీ జరిగింది..!



అమరావతి : వైసీపీలోని కొందరు సభ్యుల పై స్పీకర్ అయ్యన్న కీలక వ్యాఖ్యలు చేసారు. కొంత మంది సభ్యులు ఎవరికీ కనిపించకుండా అసెంబ్లీకి వచ్చి హాజరుపట్టికలో సంతకాలు చేసి వెళ్లిపోతున్నారంటూ సభలో చెప్పుకొచ్చారు. దీనికి కొనసాగింపుగా మరి కొన్ని వ్యాఖ్యలు చేసారు. సంతకాలు చేసి సభకు రాని వారి పేర్లను వెల్లడించారు. దీంతో, సంతకాలు .. అయ్యన్న వ్యాఖ్యల పై వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ స్పందించారు. ఈ వ్యవహారం పైన క్లారిటీ ఇచ్చారు.

సభకు హాజరు కాకుండా

వైసీపీ ఎమ్మెల్యేలు కొందరు సభకు హాజరు కాకుండా.. సంతకాలు చేయటం పైన అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. కొందరు ఎమ్మెల్యేలు 'దొంగల్లా వచ్చి వెళ్తున్నారు. మిమ్మల్ని ప్రజలెన్నుకున్నారు.. మీరంతా ఎమ్మెల్యేలు. దొంగల్లా వచ్చి సంతకాలు పెట్టాల్సిన కర్మ ఏమొచ్చింది? గౌరవప్రదమైన ఎమ్మెల్యే స్థానంలో ఉండి ఇలా చేయడం కరెక్టు కాదు. హాజరుపట్టికలో సంతకం చేసి సభకు ముఖం చాటేయడం వారి గౌరవాన్ని తగ్గించింది తప్ప పెంచలేదంటూ స్పీకర్ వ్యాఖ్యానించారు. సభకు ఎన్నికైన సభ్యులు సగౌరవంగా సభకు రావాలి. అసెంబ్లీకి వెళ్లి మా సమస్యలపై మాట్లాడమని ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారని చెప్పుకొచ్చారు.

సంతకాలు చేసి

ఇదే సమయంలో ఎవరికీ కనిపించకుండా కొంత మంది సభ్యులు అసెంబ్లీకి వచ్చి హాజరుపట్టికలో సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని తెలిపారు. వీరిలో ముఖ్యంగా వై.బాలనాగిరెడ్డి (మంత్రాలయం), తాటిపర్తి చంద్రశేఖర్ (యర్రగొండపాలెం), వేగం మత్స్యలింగం (అరకు), బి.విరూపాక్షి (ఆలూరు) విశ్వేశ్వరరాజు(పాడేరు), అమరనాథ్‌రెడ్డి (రాజంపేట), దాసరి సుధ (బద్వేలు) ఉన్నారని.. వేర్ వేరు తేదీల్లో హాజరుపట్టికలో వారు సంతకాలు చేసిన ట్లు తన దృష్టికి వచ్చిందని స్పీకర్ చెప్పుకు చ్చారు. జనసేన సభ్యుడు కొణతాల రామకృష్ణ స్పంది స్తూ.. ప్రజల సొమ్ము జీతంగా తీసుకుంటూ సభకు రాకుండా సంతకాలు పెట్టడంపై ఎథిక్స్ కమిటీ కి నివేదించాలని కోరారు. ఈ విషయం పైన వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ స్పందించారు.

వైసీపీ వాదన ఇలా

ఈ మేరకు తాటిపర్తి సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసారు. బహుజన శాసన సభ్యులను దొంగ లని సంభోదిం చడం స్పీకర్ గారి విజ్ఞతకు వదిలేస్తున్నా... ,ప్రజాస్వామ్యంలో దొంగలంటే ముఖ్య మంత్రిని వెన్నుపోటు పొడిచి కుర్చీ ఎక్కినోళ్లు,వేలంపాటలో సభ్యులను సరసమైనా ధరతో కొన్నోళ్లు, వైశ్రాయ్ హొటల్లో క్యాంపులు నడిపినోళ్లు,స్పీకర్ ను అడ్డుపె ట్టుకొని పార్టీ పక్షనేతను పోటు పొడిచినోళ్లు, జయప్రదంగా పార్టీని, పార్టీ నిధిని దోచినోళ్లని స్పీకర్ గారు తెలుసుకోగలరని ఆశిస్తున్నా...అంటూ పోస్టు చేసారు. దీనికి కొనసాగింపుగా.. మేమేమీ గోడలు దూకి, అర్ధరాత్రులు, అపరాత్రుల్లో సంతకం పెట్టలేదు...మా నియోజకవర్గ సమస్యలను ప్రశ్నల రూపంగా సభ ముందు కు తీసుకొచ్చే క్రమంలో అసెంబ్లీ సిబ్బంది సూచన మేరకే సంతకాలు పెట్టాం కానీ దొంగలుగా కాదు...అని తాటిపర్తి ఎక్స్ ఖాతాలో పోస్టు చేసారు.

# డీఎస్సీ నోటిఫికేషన్ పై బిగ్ అప్డేట్..!!




అమరావతి : ఏపీలో డీఎస్సీ నోటిఫికేషన్ జారీకి రంగం సిద్దమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామని హామీ ఇచ్చింది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యత లు స్వీకరించిన తరువాత ఈ అంశం పైనే తొలి సంతకం చేసారు. నోటిఫికేషన్ జారీ ప్రక్రియ ఆ లస్యం అయింది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రక్రియ పూర్తి చేస్తామని కూటమి నేతలు చెబుతున్నారు. అందులో భాగంగా ఇప్పుడు నోటిఫికేషన్ జారీకి రూట్ క్లియర్ అయింది. హామీ అమలు దిశగా కసరత్తు కొనసాగుతోంది.

ఎస్సీ వర్గీకరణ

ఏపీలో 2024 ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత నోటిఫికేషన్ జారీ పైన కసరత్తు జరుగుతోంది. 16,347 పోస్టుల భర్తీకి వీలుగా కార్యాచరణ మొదలైంది. జూన్ లో మొదల య్యే విద్యా సంవత్సరం లోగా ఈ భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇదే సమయం లో ఎస్సీ వర్గీకరణ అంశం తెర మీదకు రావటం.. సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో ఈ అంశం పైన స్పష్ట త ఇచ్చిన తరువాత డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తాజాగా ఎస్స వర్గీక రణ పైన ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ఇచ్చిన నివేదికకు ఏపీ మంత్రివర్గం ఆమోదించింది. తాజాగా అసెంబ్లీలో ఈ నివేదిక అమలు దిశగా తీర్మానం చేసారు. ఈ సమయంలోనే చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేసారు.

అసెంబ్లీలో ప్రకటన

అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేసి కేంద్రానికి పంపితే సమస్య పరిష్కారం అవుతుందని వివరించారు. అదేవిధంగా జిల్లాల వారీగా కేటగీరి విభజన చేయాల్సి ఉంటుందన్నారు. జనగణన తర్వాత మరోసారి జిల్లాల వారీగా కేటగీరిల విభజన చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం స్పష్టం చేశారు. వర్గీకరణ పైన నిర్ణయం తరువాత డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వం గతంలో నిర్ణయం తీసుకుంది. ఇక, తాజాగా రాజీవ్ రంజన్ మిశ్రా కమిటీ 59 ఉపకులాలను మూడు కేటగి రీలుగా విభజించి రిజర్వేషన్లను కేటాయించారు. దాని ప్రకారం.. 8శాతం పోస్టులు మాలలు, ఉప కులాలుబీ ఆరు శాతం మాదిగలు, ఉపకులాలుబీ 1 శాతం రెల్లి సామాజిక వర్గానికి వస్తాయి. మూడూ కలిపితే 15 శాతం అవుతుంది. ఇక, ఇప్పుడు ప్రభుత్వం తొలుత రాష్ట్రం యూనిట్ గా అమలు చేసి.. సెన్సెస్ తరువాత జిల్లాల వారీగా వర్గీకరణ అమలు చేయాలని నిర్ణయించింది.

నోటిఫికేషన్ జారీ దిశగా

ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు పై ఆర్డినెన్స్ జారీ దిశగా అడుగులు వేస్తోంది. దీంతో, ఇప్పుడు డీఎస్సీ తో సహా ఇతర పరీక్షల నోటిఫికేషన్ జారీ ప్రక్రియ వేగవంతం కానుంది. అందులో భాగంగా 16,347 పోస్టులను భర్తీ చేయనుంది. ప్రభుత్వం గుర్తించిన ఖాళీల మేరకు స్కూల్ అసిస్టెంట్: 7,725, సెకండరీ గ్రేడ్ టీచర్ : 6,371, శిక్షణ పొందిన గ్రాడ్యు యేట్ టీచర్ : 1,781, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ : 286, ప్రిన్సిపాల్: 52, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ : 132 పోస్టులు ఉన్నాయి. ఈ నెలాఖరు లోగానే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ అయ్యే అవకా శం ఉందని అంచనా వేస్తున్నారు. జూన్ లో వేసవి సెలవుల తరువాత స్కూళ్లు ప్రారంభించే లోగా ప్రక్రియ పూర్తి చేయాలని భావిస్తున్నారు.

# వాహనదారులకు షాక్.. ఇకపై కొత్త ట్రాఫిక్ రూల్స్.. అది లేకుంటే కష్టమే!



హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో వాహనాల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. దీనివల్ల ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కావడంతో పాటు పర్యావరణ కాలుష్యం కూడా పెరుగుతుంది. హైదరాబాద్ లో ట్రాఫిక్ కు తగ్గట్టు ఎన్ని ఫ్లైఓవర్లు నిర్మించినా, వాహనాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న కారణంగా రహదారులపై తీవ్రమైన రద్దీ నెలకొంటుంది. దీంతో పాటు పొల్యూషన్ కూడా విపరీతంగా పెరుగుతుంది.

ఆ విషయంలో వాహనదారులకు అలెర్ట్

ఇలా వాహనాల సంఖ్య ప్రతిరోజు పెరుగుతూ పొల్యూషన్ ఎక్కువ కావడం నగరవాసులకు పెద్ద సమస్యగా పరిణమించింది ఈ క్రమంలోనే ఈ సమస్యపై దృష్టి సారించిన రవాణా శాఖ ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు రెడీ అవుతుంది. ప్రస్తుతం నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పొల్యూషన్ విషయంలో వాహనదారులపై కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి రెడీ అయింది.

పీయూసీ సర్టిఫికెట్ స్థితి ధృవీకరణ.. ఆపై చాలాన్లు

తెలంగాణ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ తో కలిపి రియల్ టైం ఎన్ఫోర్స్మెంట్ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. ఈ వ్యవస్థతో నగరంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు వాహనాల నెంబర్ ప్లేట్లను పరీక్షించి వాటి పియుసి సర్టిఫికెట్ స్థితిని ధ్రువీకరిస్తాయి. పియుసి సర్టిఫికెట్ లేని వాహనాలను గుర్తించి ముందుగా ఆ యజమానులను అలర్ట్ చేస్తూ సందేశాలు పంపుతాయి. ఆ తరువాత ఈ చలాన్ లను జారీ చేస్తాయి. పొల్యూషన్ సర్టిఫికెట్ లేకున్నా డిజిటల్ చలానా విధానం కాలుష్య నియంత్రణ కోసం చేసే ఈ చర్యలకు ట్రాఫిక్ ఉల్లంఘనలకు ఏ విధంగా అయితే డిజిటల్ చలానా విధానం అమలులో ఉందో అదే తరహాలో డిజిటల్ చలానా విధానం పనిచేస్తుంది. హైదరాబాద్ నగరంలోని వెహికలర్ పొల్యూషన్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా పియుసి సర్టిఫికెట్లు ఆన్లైన్లో రీజనరేట్ చేస్తారు. ఈ విధానంలో ఆన్లైన్ ద్వారానే చలాన్లు వాహదారులకు చేరుతాయి.

నగర ప్రజల శ్రేయస్సు కోసమే కఠిన నిర్ణయం

ఇక ప్రతి వాహనం, దాని చరిత్ర ఆధారంగా చలాన్ల సంఖ్య పెరిగితే దానికి సంబంధించిన యజమాని వాహనానికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. పర్యావరణ పరిరక్షణ కోసం నగరంలో కాలుష్యాన్ని నియంత్రించడం కోసం తీసుకొస్తున్నటువంటి ఈ విధానం నగర ప్రజల శ్రేయస్సు కోసమే అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

వాహనాదారులు తస్మాత్ జాగ్రత్త

కాలుష్యాన్ని తగ్గించి నగరవాసుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకొని దీనిని కఠినంగా అమలు చేయడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ రెడీ అయ్యారు. ఇకపై పొల్యూషన్ క్రియేట్ చేసే వాహనాలు ఏవైనా ఉంటే ఆ వాహన యజమానులు తస్మాత్ జాగ్రత్త.

# RR to Introduce New Captain for SRH Clash

In a significant development leading up to the Indian Premier League (IPL) 2025, Rajasthan Royals announced a temporary change in leadership. Sanju Samson, the designated captain, has been sidelined for the initial three matches due to an incomplete recovery from an injury. Consequently, the baton of captaincy will be passed to Riyan Parag during this period. This adjustment means that Samson will not lead the team in their encounters against the Sunrisers Hyderabad, Kolkata Knight Riders, and Chennai Super Kings. He is, however, expected to reclaim his role as captain for the game against the Punjab Kings on April 5, provided he regains full fitness. Until then, Samson will contribute to the team primarily as a batter.The announcement comes as the Sunrisers Hyderabad prepare to host the Rajasthan Royals for their inaugural match of the IPL 2025 season. Scheduled for March 23 (Sunday) at 3.30 pm, the clash will take place at the Rajiv Gandhi International Stadium in Hyderabad. This game marks the beginning of the campaign for both teams, with Sunrisers Hyderabad stepping into the tournament as the defending runners-up. The adjustment in Rajasthan's leadership adds an intriguing layer to the buildup of this highly anticipated match.Rajasthan Royals, in anticipation of the new season, have made strategic moves to strengthen their squad. Retaining key players such as Sanju Samson, Riyan Parag, Shimron Hetmyer, Dhruv Jurel, Yashaswi Jaiswal, and Sandeep Sharma, they




have laid a solid foundation for team continuity. Furthermore, the franchise invested wisely in the mega auction, securing the services of renowned cricketers like Nitish Rana, Jofra Archer, Maheesh Theekshana, and Wanindu Hasaranga. These acquisitions are seen as a significant boost, enhancing the team's capabilities and depth ahead of the competitive season.This leadership change and strategic reinforcement highlight Rajasthan Royals' intent to adapt and thrive amidst challenges. With a reinvigorated squad and an interim captain leading the charge, the team looks poised to make a strong statement in the upcoming fixtures, starting with their face-off against Sunrisers Hyderabad. As the tournament unfolds, it will be interesting to see how these early adjustments influence Rajasthan Royals' performance and whether they can navigate through the initial hurdles to establish themselves as formidable contenders for the IPL 2025 title

## Cash Found at Delhi High Court Judge's Home, Supreme Court Collegium Orders Transfer



...The Supreme Court Collegium has decided to transfer Justice Yashwant Verma from the Delhi High Court back to Allahabad after a large sum of unaccounted cash was discovered at his official residence. The decision was taken after emergency responders found the money last week during Holi vacations, raising serious concerns within the judiciary.The incident unfolded after a fire broke out at Justice Verma's bungalow. Since he was not in the city at the time, his family members called emergency services, who then alerted the police. What began as a routine fire emergency quickly turned into a controversy as officials discovered the cash inside the residence. The matter escalated through official channels and reached the Supreme Court Collegium, headed by Chief Justice of India Sanjiv Khanna. The five-member Collegium, taking a serious view of the situation, unanimously decided to transfer Justice Verma.However, sources indicate that some members felt a mere transfer might not be sufficient. There were discussions about whether he should be asked to resign to prevent damage to the judiciary's reputation. If Justice Verma refuses to step down, an internal inquiry could be initiated by the Chief Justice, which could pave the way for his potential removal by Parliament.As per the Supreme Court's 1999 guidelines on judicial misconduct, when allegations arise, the Chief Justice first seeks a response from the judge concerned. If dissatisfied, or if the matter requires further investigation, an internal committee is formed, including one Supreme Court judge and two High Court Chief Justices. If the findings indicate serious misconduct, the judge is asked to resign. If they refuse, the Chief Justice can formally request the government to initiate removal proceedings in Parliament under Article 124(4) of the Constitution.Justice Verma has not yet responded to the controversy. With judicial integrity at stake, all eyes are now on how the higher judiciary will navigate this sensitive issue in the days to come.

## What An Idea Sirji! Look what Chahal wore amidst alimony rumors




Team India cricketer have been having a tough time in sustaining their marriages and the same has been observed earlier in the case of Mohammed Shami and Hardik Pandya and most recently in the case of Yuzvendra Chahal.In the case of Chahal, he is still facing legal repercussions over the divorce episode that happened with Dhanashree Varma earlier. The alimony case is still at court and Chahal appeared for investigation today and so did Dhanashree.The choice of clothing that Chahal opted for the court proceedings today is beyond ordinary. He had a very cryptic message to deliver in terms of the terminology that were printed on his T-shirt, and also those of his friends.The T-shirt that Chahal would wore to the court proceedings today, had the term “Be your own sugar daddy imprinted on it.” Many people are saying that this is an indirect control on Dhanashree for depending on Chahal for alimony.I am interestingly enough, the T-shirt that was worn by the friend of Chahal had the term “ They come, they go” imprinted on it. It was a very influential message that was delivered by Chahal and his team through their choice of clothing today.What must be noted here is that Chahal and Dhanashree had separated recently. However, Dhanashree, despite being an independent woman who has been operating as a social media, influencer decided to take alimony from Chahal.Their marriage lasted for just 18 months, and in the meanwhile, Dhanashree had asked for alimony in this case already. On this note, Chahal has now shared a cryptic message through his choice of clothing.

## Bill Gates Moving To Hyderabad? What's The Story?

One of the proudest exponents of the global tech revolution is Bill Gates who is the founder of Microsoft is a world renowned philanthropist with multiple contributions to different projects across the globe.In this context, the latest developments are suggesting that Bill Gates could soon be moving to Hyderabad amid the reports that he is even building a house in Hyderabad.Though this is just an unverified speculation for the time being, there is a lot of debate happening on this matter, as Bill Gates had openly admitted his love for India and his tendency to move to the country sooner or later.Gates had earlier stated that he loves the Indian culture and also the kind of generosity and cultural diversity that is observed here. He had travelled to India multiple



times in the past and coincidentally, he is currently in India itself as he is on a tour here.For those wondering about the logical challenges about this, it can be noted that Bill Gates and his wife Melinda Gates had been operating the famous Gates foundation in India for many years. They have actively contributed to several philanthropic projects and social infrastructure construction projects here.This has now led to a social media discourse about Bill Gates, potentially setting up his camp in India and more importantly in Hyderabad, which is the cultural hub of the Telugu community. Incidentally, the very same Bill Gates is responsible for the IT in Hyderabad as he was the one who first set up the Microsoft Office in Hyderabad in 1995.For now, this speculation appears to be a far-fetched one, but it must be noted that there is very much a possibility of this happening in the future based on the potential decisions taken by the global entrepreneur.Nevertheless, having a global name, like Bill Gates settled down in Hyderabad is going to be a huge deal for the city and also the Telugu community.

# 86-Year-Old Scammed of 20 Crore in Digital Arrest Fraud

In a distressing incident in Mumbai, an elderly woman became the victim of a sophisticated scam, losing over 20 crore rupees to fraudsters who falsely claimed she was under a "digital arrest." The 86-year-old from South Mumbai was coerced into believing she was implicated in illegal money laundering activities and was instructed to remain confined to her home. This harrowing ordeal lasted for two months, during which she was systematically extorted for large sums of money.The scam began with a phone call from a person purporting to be a CBI officer. This individual ominously warned the senior citizen, "Your account was involved in illegal money laundering activities. You have been digitally arrested. You must stay at home and not go anywhere. We are conducting an investigation. We will check on you every three hours. Otherwise, your children will be arrested." Acting under the fear of her and her family's safety, the woman complied with the demands, leading to her financial exploitation.Amidst this turmoil, the victim managed to seek



help, which prompted the authorities' swift action. The police responded to her plight by tracing and freezing Rs. 77 lakhs that had already been siphoned off to various accounts and launching an operation to capture those responsible. So far, three culprits have been apprehended in different locales across Mumbai, with efforts ongoing to arrest the remaining two suspects involved in this egregious scheme. This incident has shed light on the increasing sophistication of cyber criminals and the vulnerabilities of individuals in the digital age.

## Pawan Kalyan Backs Naidu for CM



....In a recent statement, Pawan Kalyan expressed his admiration and support for Chandrababu Naidu, advocating for his third consecutive term as Chief Minister of Andhra Pradesh, akin to Prime Minister Narendra Modi's trio of victories. Kalyan's endorsement of Naidu's leadership underscores his belief in Naidu's ability to steer the state towards prosperity. He highlighted that under Naidu's guidance, he is eager to contribute and further his understanding of governance. This sentiment was shared during the Andhra Pradesh Legislature Cultural Evening, signifying Kalyan's deep respect for Naidu's political acumen and his vision for the state's development.Kalyan's allegiance to Naidu is not new. His unwavering support became evident when Naidu faced incarceration in Rajahmundry Central Prison during YS Jagan's administration. This support played a crucial role in altering Andhra Pradesh's political landscape, leading to a monumental win for the TDP-Janasena-BJP alliance. The coalition secured a remarkable 164 seats, with the TDP claiming 135, Janasena 21, and the BJP 8, significantly reducing the YSRCP's presence from 151 to a mere 11 MLA seats. Kalyan's latest proclamation serves to reinforce his steadfast commitment to Naidu and their collective aim for the state's advancement.By reiterating his dedication to working under Chandrababu Naidu and lauding his leadership qualities, Pawan Kalyan has captured the admiration of both TDP workers and leaders. His statements underscore the importance of experienced leadership in fostering the growth and development of Andhra Pradesh. Kalyan criticized the state's direction under the previous government, emphasizing the need for Naidu's expertise to return the state to a path of growth. His desire to see Naidu achieve a hat-trick in the Chief Ministerial role is a testament to his belief in Naidu's vision and capabilities.Kalyan's explicit support for Chandrababu Naidu sends a clear message to the political sphere of Andhra Pradesh, particularly to the YS Jagan-led YSRCP. This gesture of unity and shared vision between Kalyan and Naidu is seen as a significant blow to the YSRCP's aspirations for a political comeback. The strength of the TDP-Janasena alliance, bolstered by Kalyan's endorsements, suggests a challenging road ahead for their opponents.In conclusion, Pawan Kalyan's recent statements not only reaffirm his allegiance to Chandrababu Naidu but also highlight a shared commitment to the prosperity of Andhra Pradesh. By advocating for Naidu's leadership and expressing a willingness to learn and contribute under his mentorship, Kalyan positions himself as a dedicated ally in the pursuit of the state's growth and development. This political solidarity between Kalyan and Naidu is poised to shape the future of Andhra Pradesh's political landscape.

## Need Of The Hour: Tollywood Moves Away From Politics




Telugu states are primarily driven by two factors and they are cinema and politics. This has been the case all along, and there has often been interlude between the two of them as well, considering that several film stars have gone to try their hand in politics.Apart from the direct entry in politics, there are several actors and directors who had earlier supported their favourite political parties at different capacities. During the election period, a few heroes and directors coming out and supporting their favourite political parties in a vocal manner. However, this turned out to be a detrimental factor with the change of governments in both Andhra Pradesh and Telangana. Few directors whose vocally supported BRS during KCR's time as the chief minister are now left without any projects and they are struggling to gain even location permissions under the Revanth Reddy government.But at the same time, if a few people support Revanth Reddy now, then there is every chance that BRS government will also start to impose on them once they come to power.Same as the case in Andhra Pradesh as well. A few directors and actors who had supported YS Jagan during his time as the chief minister are now facing complex situations and a few of them are even fighting legal cases. And again, they are not in the mood to make good with Chandra Babu, either, considering that Jagan might be rampant once he becomes the CM again.The end point here is that Tollywood has essentially decided to stay away from politics for good and they are no longer intending to make such political statements in the future.This is very much the need of the hour now, considering that cinema must always stay away from active politics because any untoward statements or actions are only going to trigger the ruling government, which is not good for the industry.

## Trump Defends Musk Amid Tesla Vandalism Surge



The US President, Donald Trump, has made a public statement addressing the surge in vandalism and attacks targeting Tesla facilities and vehicles. These incidents have become more frequent following Elon Musk's appointment as the head of the Department of Energy, a change brought about by Trump's administration. In light of these events, Trump issued a stern warning through his social media platform, Truth, hinting at severe repercussions for those found guilty of such acts. He humorously suggested that perpetrators could face up to 20 years in jail, emphasizing that those encouraging these acts would also be held accountable.Elon Musk, a significant ally of Trump and the visionary behind Tesla, has seen his company's assets become targets across the United States and abroad. These attacks have escalated to the point where Tesla was compelled to retract its participation from an international auto exhibition in Canada, citing safety worries. The backlash seems to stem from Trump's controversial decisions, influenced by Musk's advice on cutting government expenditure. This advice has led to the termination of numerous government employees. Public dissent has manifested in protests outside Musk's offices and production facilities, located primarily in North America and Europe. Additionally, some senators openly critical of Musk's policies have vowed to dispose of their Tesla vehicles.In a notable incident of vandalism, five Tesla cars were set ablaze in a showroom in Las Vegas. Moreover, an automobile was defaced with derogatory graffiti. In another case, a woman was apprehended for hurling explosives at a Tesla car. Similarly, in South Carolina, an individual was arrested for igniting Tesla charging stations. These events underscore the heightened level of hostility towards Tesla and its association with the Trump administration.Amidst these tensions, Trump has shown unwavering support for Musk, even purchasing a Tesla car as he had previously promised. Musk reciprocated by delivering five Tesla cars to the White House, personally showcasing their features to the president. Trump, who selected a red car, was impressed but joked about the impossibility of taking it for a spin due to security restrictions, despite Musk's playful suggestion to surprise the Secret Service with the vehicle's speed.In conclusion, the attacks on Tesla assets reflect the polarized reactions to the Trump administration's policies and Musk's influential role within it. Trump's response, characterized by his typical flair for dramatic statements, underscores the administration's intent to clamp down on such acts of vandalism and support for major American innovators like Tesla. Despite the tensions, Trump's gesture of purchasing a Tesla vehicle highlights a strong bond between two of America's most controversial and influential figures.










# రోహిత్ శర్మను అవమానించిన పాకిస్థాన్!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను పాకిస్థాన్ క్రికెట్ అవమానించింది. అతడిని అనుకరిస్తూ ఓ వీడియో రిలీజ్ చేసింది. అలానే అతడిని బాడీ షేమింగ్ కూడా చేసినట్లు ఈ వీడియో చూస్తే అర్థమవుతోంది. దీంతో క్రికెట్ అభిమానులంతా పాకిస్థాన్ పై విరుచుకుపడుతున్నారు. ఇంతకీ ఆ వీడియోలో ఏముందో చూద్దాం..ఐపీఎల్‌కు పోటీగా పాకిస్థాన్ పీఎస్ఎల్ నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సీజన్ ఏప్రిల్ 11 నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫ్రాంఛైజీ ముల్తాన్ సుల్తాన్స్.. రోహిత్ శర్మ వాయిస్ ఓవర్ తో ఓ వీడియోను విడుదల చేసింది. ఇందులో లీగ్ మస్కట్ ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్నట్లుగా ఉంది. దానికే రోహిత్ శర్మ వాయిస్ ఓవర్ ను జత చేశారు. రీసెంట్ గా ఛాంపియన్స్ ట్రోఫీ విజయం తర్వాత నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో రోహిత్ మాట్లాడిన వ్యాఖ్యలను.. తాజా మస్కట్ వీడియోలో బ్యాక్ గ్రౌండ్‌లో ప్లే చేశారు. దీంతో ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట తీవ్ర విమర్శలకు దారి తీసింది. భారత క్రికెట్ అభిమానులంతా తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. అంతకుముందు పాకిస్థాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ ఇంగ్లీష్ మాట్లాడిన తీరును అనుకరిస్తూ... ఆసీస్ మాజీ క్రికెటర్ బ్రాడ్ హాగ్ కాస్త హాస్యాస్పదంగా మాట్లాడాడు. దీంతో తమ కెప్టెన్ ను ఇలా అవమానిస్తారా? అంటూ పాక్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేశారు. కానీ ఇప్పుడు పాకిస్థానే.. అవతలి జట్టు సారథిని అవమానిస్తే మాత్రం సైలెంటుగా ఉండటాన్ని భారత క్రికెట్ ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు.ఇది అత్యంత సిగ్గుమాలిన చర్య. ఓ సక్సెస్ ఫుల్ కెప్టెన్ పై బాడీ షేమింగ్ చేయడం సరికాదని కామెంట్లు చేస్తున్నారు. ఆ వీడియోను తీసేయాల్సిందే అని డిమాండ్ చేస్తున్నారు. క్షమాపణలు చెప్పాలని అడుగుతున్నారు.

# బీసీసీఐ రూల్స్‌ను ఉల్లంఘించిన ఆర్సీబీ ప్లేయర్స్!!




క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న మెగా పండగ ఐపీఎల్ 2025 వచ్చేసింది. తొలి మ్యాచ్ ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనుండగా.. ఇప్పటికే ఆర్సీబీ వర్సెస్ కేకేఆర్ జట్లు మైదానానికి చేరుకుని ప్రాక్టీస్ సెషన్ ను మొదలు పెట్టేశాయి. అయితే ఈ మ్యాచ్‌కు ముందు ఇప్పుడు ఆర్సీబీ ప్లేయర్స్ చిక్కులో పడే అవకాశం కనిపిస్తోంది. అందుకు కారణం బీసీసీఐ రూల్స్‌ను బెంగళూరు జట్టు ఆటగాళ్లు ఉల్లంఘించడమే.రీసెంట్‌గా బీసీసీఐ.. 10 పాయింట్లతో నియమావళిని రూపొందించి, ఆటగాళ్లు పాటించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. అందులో ఒకటి.. ఏ మ్యాచ్ కోసమైనా స్టేడియానికి జట్టు ఆటగాళ్లంతా ఒకే బస్సులో ప్రయాణించి, తిరిగి అదే బస్సులో అందరూ కలిసి వెళ్లడం. ఎవరూ కూడా వ్యక్తిగత వాహనాల్లో ప్రయాణించకూడదు. ఐపీఎల్ టీమ్ క్రికెటర్స్ కు కూడా ఇదే వర్తిస్తుందని సమాచారం. కానీ తాజాగా జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్ లో అలా జరగలేదు.ఈ ప్రాక్టీస్ మ్యాచ్ లో కోహ్లీని చూసేందుకు జనం ఎగబడ్డారు. దీంతో అతడు మ్యాచ్ అయ్యాక బయటకు వెళ్లేందుకు కష్టపడాల్సి వచ్చింది. ఓ దశలో అతడు టీమ్ బస్ కాకుండా, వ్యక్తిగత కారులో మైదానం వీడుతాడని కూడా వార్తలు వచ్చాయి. కానీ విరాట్ చివరికి జట్టుతోనే కలిసి బస్సులో ప్రయాణించాడు. ఆ సమయంలో తన అభిమానులకు ఆటోగ్రాఫ్ లు కూడా ఇచ్చాడు.అయితే ఆర్సీబీ ప్లేయర్స్ కృనాల్ పాండ్య, భువనేశ్వర్ కుమార్, హెజిల్‌వుడ్ బీసీసీఐ రూల్స్ ను ఉల్లంఘించారని తెలిసింది. వాళ్లు తిరిగి బయలుదేరేటప్పుడు టీమ్ బస్సులో కాకుండా కారులో వెళ్లారట. ఇది కాస్త కెమెరా కంటికి చిక్కింది. దీంతో వీరిపై ఇప్పుడు బీసీసీఐ ఏమైనా చర్యలు తీసుకుంటుందాఅనిక్రికెట్‌అభిమానులమదిలోప్రశ్నలు మెదులుతున్నాయి.

# బుల్లితెర నటి.. చీరలో హీటెక్కించే అందం!



టెలివిజన్ స్క్రీన్ మీద ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్న నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన అమ్మడు తెలుగు ప్రేక్షకులకు బుల్లితెర ద్వారా జనాలకు పరిచయమైంది. గుప్పెడంత మనసు సీరియల్‌లో జగతి మేడమ్ పాత్ర పోషించి యావత్తు టీవీ ప్రేక్షకులను తన వైపు తిప్పుకుంది. తక్కువ కాలంలోనే భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ, సీరియల్‌తోనే కాకుండా వెబ్ సిరీస్, సినిమాల వైపూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.అంతే కాదు, సీరియల్స్‌లో సంపాదించిన క్రేజ్‌ను మెయిన్ స్ట్రీమ్ సినిమాల్లో తనకు ఓ ప్రత్యేకమైన ప్లేస్ సంపాదించుకోవడానికి ఉపయోగించుకుంటోంది. భర్త పూర్వాజ్ దర్శకత్వంలో వచ్చిన శుక్ర, మాటరాని మౌనమిది చిత్రాల్లో నటించి తన రేంజ్ చూపించింది. తన ఫ్యామిలీ లైఫ్‌ను బ్యాలెన్స్ చేసుకుంటూనే కెరీర్‌లో ముందుకు సాగుతోంది.పెళ్లి తర్వాత కెరీర్ స్లో అవుతుందనే భయాలను కాదనుకుని, మరింత బోల్డ్‌గా తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ ఫ్యాన్స్‌కు ఎప్పటికప్పుడు గ్లామరస్ ట్రీట్స్ ఇస్తోంది. ఇప్పుడు లేటెస్ట్ గా ఆమె షేర్ చేసిన ఈ లేటెస్ట్ పిక్ సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అవుతోంది. పార్కింగ్ ఏరియాలో కార్ దగ్గర స్టైలిష్ లుక్‌లో స్టిల్స్ ఇచ్చిన జ్యోతి, అందంగా ఉండటమే కాదు, మోడరన్ అండ్ ట్రెడిషనల్ మిక్స్‌లో ఎట్రాక్ట్ చేసేలా ఫోజు ఇచ్చింది.లైట్ బ్లూ కలర్ శారీ, అందంగా మెరిసే పచ్చటి బ్లౌజ్‌లో ఆమె సింప్లిసిటీతో కూడిన హొయలు చూపించేసింది. చేతిలో కీ హోల్డర్ పట్టుకుని, అటు కార్ వైపు వాలి స్టన్నింగ్ లుక్ ఇచ్చిన స్టైల్ అందరినీ ఇంప్రెస్ చేసింది. మరీ ముఖ్యంగా, ఆమె ఇచ్చిన క్యాప్షన్ "ఇది గమనించబడటం గురించి కాదు, గుర్తుంచుకోవడం గురించి." అంటూ చెప్పిన విధానం అభిమానులను ఫిదా అయ్యేలా చేసింది. ఫ్యాన్స్ జ్యోతి లుక్స్‌పై సూపర్ రెస్పాన్స్ ఇస్తున్నారు. "జగతి మేడమ్.. ఈ స్టిల్ స్టన్నింగ్" అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# రాబిన్‌హుడ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ గెస్టు అతడేనా?



నితిన్ హీరోగా శ్రీలీల హీరోయిన్ గా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా రాబిన్‌హుడ్. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. యాక్షన్ కామెడీ థ్రిల్లర్ గా రూపొందిన ఈ సినిమాకు జీవీ ప్రకాష్ సంగీతం అందిస్తుండగా, ఇందులోని స్పెషల్ సాంగ్ ను కేతిక శర్మ చేసింది.భీష్మ తర్వాత నితిన్- వెంకీ కుడుముల కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ఈ మూవీపై అందరికీ భారీ అంచనాలున్నాయి. గతంలో వీరి కాంబోలో వచ్చిన భీష్మ సూపర్ హిట్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు రాబిన్‌హుడ్ దాన్ని మించిన హిట్ అవుతుందని అటు నితిన్, ఇటు డైరెక్టర్ వెంకీ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు.దానికి తగ్గట్టే సినిమాకు సంబంధించిన పాటలు, పోస్టర్లు, టీజర్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే ఈ మూవీలో ఆస్ట్రేలియన్ స్టార్ క్రికెటర్, సన్ రైజర్స్ మాజీ కెప్టెన్ డేవిడ్ వార్నర్ ఓ గెస్ట్ రోల్ చేసిన విషయం తెలిసిందే. వార్నర్ కు సినిమాలపై ఇంట్రెస్ట్ ఉండటం, మరీ ముఖ్యంగా తెలుగు సినిమాలంటే ఎక్కువ ఇష్టమని అందరికీ తెలుసు. తెలుగు సినిమాలకు సంబంధించిన ఎన్నో రీల్స్ ను చేసి ఆయన సోషల్ మీడియాలో షేర్ చేశాడు.వార్నర్ ఇంట్రెస్ట్‌ను క్యాష్ చేసుకోవాలనే ఆలోచనతోనే రాబిన్‌హుడ్ టీమ్ ఆయన్ని గెస్ట్ రోల్ కోసం ఒప్పించారు. రీసెంట్ గానే సినిమాలో ఆయన లుక్ కు సంబంధించిన పోస్టర్ ను కూడా మేకర్స్ రిలీజ్ చేశారు. ఆ పోస్టర్ లో వార్నర్ షార్ట్ హెయిర్ లో మాస్ ఎక్స్‌ప్రెషన్స్ తో కనిపించాడు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ మూవీకి సంబంధించి ఓ క్రేజీ న్యూస్ వినిపిస్తోంది.రాబిన్‌హుడ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు చిత్ర యూనిట్ డేవిడ్ వార్నర్ ను చీఫ్ గెస్టుగా తీసుకురావడానికి ప్రయత్నిస్తుందట. ఇప్పటికే ఆ ఈవెంట్ కు సంబంధించిన పర్మిషన్స్ కూడా వచ్చాయని, రాబిన్‌హుడ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను చాలా భారీ ఎత్తున చేయాలని మేకర్స్ డిసైడైనట్టు తెలుస్తోంది. వార్నర్ తో పాటూ పలువురు సినీ సెలబ్రిటీలు కూడా ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు రానున్నారని సమాచారం. ఇదే నిజమైతే రాబిన్‌హుడ్ మూవీపై హైప్ ఆకాశాన్నంటడం ఖాయం.

# చిల్లింగ్ మూడ్‌లో అందాల రకుల్

కన్నడ మూవీ గిల్లితో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. మొదటి సినిమాతో నటిగా మంచి గుర్తింపు దక్కించుకోవడంతో టాలీవుడ్‌లో 'కెరటం' సినిమాతో ఎంట్రీ ఇచ్చే అవకాశం దక్కించుకుంది. టాలీవుడ్‌లో మొదటి సినిమా నిరాశ పరచడంతో తదుపరి ఆఫర్ కోసం రెండేళ్లు వెయిట్ చేయాల్సి వచ్చింది. 2013లో సందీప్ కిషన్‌కి జోడీగా వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాలో నటించింది. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, సినిమాలో ఆమె పాత్రకు మంచి ప్రాముఖ్యత లభించింది, పాత్రకు తగ్గట్లుగా రకుల్ ప్రీత్ సింగ్ తన నటనతో మెప్పించింది. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమా తర్వాత రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్‌లో వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు.టాలీవుడ్‌లో దాదాపు పదేళ్ల పాటు వరుసగా సినిమాలు చేసింది. ఒకానొక సమయంలో టాలీవుడ్ స్టార్ హీరోలకు సైతం డేట్లు ఇవ్వలేని పరిస్థితిలో రకుల్ ప్రీత్ సింగ్ సినిమాలు చేసింది. టాలీవుడ్‌లోని దాదాపు అందరు స్టార్ హీరోల సినిమాల్లోనూ రకుల్ ప్రీత్ సింగ్ నటించిన విషయం తెల్సిందే. తెలుగులో ఈ అమ్మడు దశాబ్ద కాలం పాటు వెనక్కి తిరిగి చూసుకోకుండా సినిమాలు చేసింది. కానీ గత కొన్నాళ్లుగా ఈమెకు టాలీవుడ్‌లో ఆఫర్లు కనిపించడం లేదు. టాలీవుడ్‌లో ఆఫర్లు దక్కని సమయంలో బాలీవుడ్‌లో సినిమాలు చేసింది. అక్కడ ఒకే సారి అర డజను సినిమాలు చేయడంతో బిజీ హీరోయిన్‌గా మారింది. కానీ ఆ అరడజను సినిమాల్లో ఒక్కటి కూడా రకుల్ కి హిట్ తెచ్చి పెట్టలేదు.సినిమాలతో బిజీగా లేని ఈ సమయంలో సోషల్ మీడియా ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. అందమైన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తున్న రకుల్ ప్రీత్ సింగ్ ఎప్పటికప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. తాజాగా మరో ఫోటో షూట్‌ను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. ఇటీవల రకుల్ భర్తతో కలిసి విదేశాలకు వెళ్లిన విషయం తెల్సిందే. వివాహ వార్షికోత్సవం సందర్భంగా విదేశాల్లో హాలీడేస్‌ను ఎంజాయ్ చేసిన రకుల్, జాకీ భగ్నాని సోషల్ మీడియాలో పలు ఫోటోలను షేర్ చేశారు. అందులో భాగంగా ఈ ఫోటోలు సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. రకుల్ చాలా సంతోషంగా, చిల్లింగ్ మూడ్‌తో చిరు మందహాసంతో కనిపిస్తూ చూపరుల దృష్టిని ఆకర్షిస్తోంది.రకుల్ ప్రీత్ సింగ్ ఈ ఏడాదిలో మేరి హస్బెండ్‌కి బివి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. అయినా ఈమె చేతిలో రెండు హిందీ సినిమాలు ఉన్నాయి. అందులో ముఖ్యంగా సూపర్ హిట్ సీక్వెల్ 'దే దే ప్యార్ దే 2' పై ఈమె ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తుంది. ఈ సీక్వెల్‌తో పాటు మరో హిందీ సినిమాలోనూ ఈమె ఎంపిక అయింది. ఆ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో ఉండే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇండియన్ 3 లోనూ ఈమె కీలక పాత్రలో కనిపించబోతుంది అనే విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈమె చేతిలో ఉన్న సినిమాలు కొన్నే కావడంతో వాటి ఫలితాలు ఎలా ఉంటాయి, భవిష్యత్తు ఎలా ఉంటుందో అనే ఆందోళన ఆమె ఫ్యాన్స్‌లో వ్యక్తం అవుతోంది. రకుల్ మాత్రం చాలా నమ్మకంతో కెరీర్‌లో ముందుకు సాగుతుంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM